manavishwam.com

# మన విశ్వం

VOICE OF THE PEOPLE-POWER OF TRUTH

తెలుగు వార్తా దినపత్రిక

MANAVISHWAM TELUGU DAILY

వరంగల్ | సంపుటి : 01 | సంచిక : 38 | ఆదివారం, జూలై 26 2026 | పేజీలు - 8 | వెల : 5/-

కొన్నింటిని ఓర్చుకో
కొందరిని చూసి నేర్చుకో
ఎంత మనవాళ్లు అనుకున్నా
ఎవరు ఏక్షణం ఎలా
మారిపోతారో
ఎవరికీ తెలియదు..!

నీట్ ఉద్యమం విజయం..! ధర్మేంద్ర ప్రధాన్

# రాజీనామా

- ప్రధాని మోదీకి రాజీనామా లేఖ సమర్పణ
- విద్యార్థుల ఆకాంక్షలకు గౌరవంగా నిర్ణయమని ప్రకటన
- దేశవ్యాప్తంగా సాగిన నిరసనలకు కీలక ముగింపు




**న్యూఢిల్లీ, జులై 25 (మన విశ్వం):** దేశవ్యాప్తంగా నీట్ పరీక్షల అక్రమాలు, ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై నెలలుగా కొనసాగుతున్న విద్యార్థుల ఉద్యమం కీలక మలుపు తిరిగింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి సమర్పించిన అనంతరం ఆయన విడుదల చేసిన ప్రకటనలో, దేశ

మిగతా 2లో...

## యువతకు చట్టసభల

# తలుపులు తెరుస్తాం!

- 21 ఏళ్లకే ఎమ్మెల్యే, ఎంపీ పోటీకి తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం
- కేంద్రానికి ప్రతిపాదన పంపుతాం
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా యువత విజయమే: సీఎం రేవంత్ రెడ్డి





**తెలంగాణ బ్యూరో , జూలై 25 (మన విశ్వం):** దేశ భవిష్యత్తును యువతే నిర్ణయించాల్సిన సమయం వచ్చిందని, అందుకు చట్టసభల్లో యువత ప్రాతినిధ్యం పెరగాల్సిందేనని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ జనాభాలో దాదాపు 30 శాతం యువత ఉన్నప్పటికీ, చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం

మిగతా 2లో...

# రహదారి భద్రతపై తెలంగాణ పోలీసుల అవగాహన ప్రచారం

- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి
- సీటు బెల్ట్, వేగ నియంత్రణ, మొబైల్ వినియోగంపై హెచ్చరిక
- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సందేశం




**హైదరాబాద్, జూలై 25 (మన విశ్వం ):** రహదారి ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ పోలీసులు రోడ్డు భద్రతపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. “రహదారులపై భద్రత... మన బాధ్యత, మన జీవితం” అనే సందేశంతో రూపొందించిన అవగాహన పోస్టర్ ద్వారా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు.

రోడ్డు దాటే సమయంలో జీబ్రా క్రాసింగ్‌లను మాత్రమే వినియోగించాలని, వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని పోస్టర్‌లో పేర్కొన్నారు. చిన్న జాగ్రత్తే ప్రాణాలను కాపాడగలదని, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు.

అధిక వేగం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరిస్తూ, నిర్ణయించిన వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. వాహనం

మిగతా 2లో...

## ఎల్-నీనోకు ముందస్తు

# ‘భగీరథ’ వ్యూహం

- రాష్ట్రంలో 100 రోజులకు సరిపడా నీటి నిల్వలు
- తాగునీటి సరఫరాపై మంత్రి సీతక్క ఉన్నతస్థాయి సమీక్ష
- అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక



**హైదరాబాద్, జులై 25(మన విశ్వం):** దేశవ్యాప్తంగా ఎల్-నీనో ప్రభావం కనిపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో మిషన్ భగీరథ నీటి సరఫరా పరిస్థితులపై ఉన్నతాధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ ప్రత్యామ్నాయ చర్యలతో సిద్ధంగా ఉండాలని సూచించారు.సింగూరు, పాలేరు వంటి కొన్ని జలాశయాల్లో నీటి నిల్వలు

మిగతా 2లో...

# సేవే నిజమైన రాజకీయం

- యువతకు హరీశ్‌రావు పిలుపు
- కేసీఆర్ నాయకత్వాన్ని ప్రశంసించిన నేత
- ప్రజాసేవే రాజకీయ లక్ష్యమన్న వ్యాఖ్య



**హైదరాబాద్, జూలై 25 (మన విశ్వం):** రాజకీయం అంటే కేవలం ఎన్నికల్లో గెలవడం, అధికారం చేపట్టడం మాత్రమే కాదని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన రాజకీయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. 99టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘స్టేట్స్‌మ్యాన్ ఎక్సలెన్స్ అవార్డ్స్--కాంక్లేవ్’లో ‘పాలిటిక్స్ బియాండ్ పవర్’ అంశంపై మాట్లాడుతూ యువతను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. నేటి యువత రాజకీయాన్ని ఎన్నికలు, సామాజిక మాధ్యమాలు, విమర్శలకే పరిమితం చేసి చూస్తోందని హరీశ్‌రావు అన్నారు. కానీ రైతుకు నీరు, విద్యార్థికి విద్య, యువతకు ఉపాధి, ప్రజలకు మెరుగైన వైద్యం, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు అందించడమే అసలైన రాజకీయమని పేర్కొన్నారు. అధికారం అనేది ప్రజాసేవకు ఒక సాధనం మాత్రమేనని, సేవే అంతిమ లక్ష్యంగా ఉండాలని చెప్పారు.తెలంగాణ ఉద్యమాన్ని ప్రస్తావిస్తూ, ఒక గొప్ప లక్ష్యానికి బలమైన నాయకత్వం, యువత శక్తి కలిస్తే చరిత్ర సృష్టించవచ్చని అన్నారు. తెలంగాణ సాధన అసాధ్యమని భావించిన సమయంలో కేసీఆర్ తన నాయకత్వం,

మిగతా 2లో...

## విద్యాశాఖ పగ్గాలు

# ప్రహ్లాద్ జోషికి

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో అదనపు బాధ్యతలు
- పూర్తిస్థాయి మంత్రి నియామకం వరకు బాధ్యతల నిర్వహణ




**న్యూఢిల్లీ, జూలై 25 (మన విశ్వం):** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర కేబినెట్ సీనియర్ మంత్రి ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అదనపు బాధ్యతలను అప్పగించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సిఫారసు మేరకు రాష్ట్రపతి ఈ నిర్ణయానికి ఆమోదం తెలిపినట్లు రాష్ట్రపతి భవన్ శనివారం వెల్లడించింది.

ప్రస్తుతం వినియోగదారుల వ్యవహా రాలు, ఆహార--ప్రజా పంపిణీ, నూతన మరియు పునరుత్పాదక ఇంధన శాఖలను నిర్వహిస్తున్న ప్రహ్లాద్ జోషి, ఇకపై విద్యాశాఖను కూడా అదనంగా పర్యవేక్షిం చనున్నారు. కొత్త విద్యాశాఖ మంత్రిని నియమించే వరకు ఈ బాధ్యతలు ఆయన వద్దే కొనసాగనున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది.

నీట్ పరీక్షల అక్రమాలు, ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు ఉధృతం

మిగతా 2లో...

## తెలంగాణ బీజేపీ సంస్థాగత

# బలోపేతంపై దృష్టి

- రాష్ట్ర పదాధికారులతో సునీల్ బన్సల్ సమీక్ష
- క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణకు ప్రణాళికలు



**హైదరాబాద్, జులై 25(మన విశ్వం ):** తెలంగాణలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంపై భారతీయ జనతా పార్టీ దృష్టి సారించింది. ఇందులో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పదాధికారుల ముఖ్య సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో రాష్ట్ర అధ్యక్షుడు

మిగతా 2లో...

# సంపాదకీయం

## కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు




విద్యార్థుల ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు కాంగ్రెస్, ఆప్ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. తమ కంట్రోల్‌లో తీసుకునేందుకు రాహుల్ నానా యాతన పడుతున్నారు. తానే ముందుండి ఇదంతా నడిపిస్తున్న ట్లుగా వ్యవహరించారు. ప్రధాని మోడీ నివాసం ముందు ఆకస్మిక ధర్నాకు దిగడం, రాష్ట్రాల్లో మద్దతుగా కాంగ్రెస్ ఆందోళనలకు దిగడం చూస్తుంటే కాంగ్రెస్ రాజకీయ లబ్ది పొందేందుకు ఎత్తులు వేస్తోందని అర్థం అవుతోంది. అభిజిత్ దీప్కే వెనకాల కాంగ్రెస్ ఉందా లేదా అన్నది తెలియదు. ఒకవేళ ఉంటే విద్యార్థులు వెంటనే కాంగ్రెస్‌ను పక్కన పెట్టాలి. ఎందుకంటే విద్యార్థుల ఉద్యమం పక్కదారి పట్టే అవకాశం ఉంది. విద్యార్థులు ఉద్యమించడం ద్వారా ఒక్క నీట్ సమస్య కాకుండా అనేక సమస్యలు, ముఖ్యంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే ఛాన్స్ ఉంటుంది. కాంగ్రెస్‌ను దగ్గరకు రానీయనంతవరకు అభిజిత్ దీప్కే ఉద్యమానికి ఢోకా ఉండదు. ఎందుకంటే నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. యువత కూడా జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసనకు రావడంలో నిజాయితీ ఉంది. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా పోలీసులు, నిరసనకారులకు మధ్య హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో రెండు వర్గాలు గాయపడ్డాయి. ఈ ఉద్యమంలో ప్రధాన ఎజెండా పేపర్ లీకుల నుంచి విషయం తప్పుదారి పడుతున్నట్లు కనిపిస్తోంది. ఉద్యమంలో యువత పాల్గొంటున్నప్పటికీ, వారితో పాటు కొన్ని మత శక్తులు కూడా ప్రవేశించాయని స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా జంతర్ మంతర్ వద్ద అసలైన ఎజెండా పక్కకు పోయి రామమందిరం, హిందూ దేవతల్ని తిట్టడం, జర్నలిస్టులపై దాడులు, భారత సైన్యంపై విద్వేష వ్యాఖ్యలు, జిహాద్ నినాదాలు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని శక్తులు ఈ ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థి ఉద్యమం మత ఉద్యమంగా మారుతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మరోవైపు, నిహాంగ్ సిక్కులు కత్తులు, కిర్పాన్లు, ఈటెలతో కనిపించడం మరింత వివాదాస్పదమైంది. వీటిని ఊపుతూ ప్రదర్శనలు చేయడంపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. పలువురు మేధావులు కూడా ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన సమన్వయం లేకపోతే ప్రశాంతమైన ఉద్యమం బయటి శక్తుల ప్రయోజనాలకు ఉపయోగించే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు. బుధవారం రాత్రి యూట్యూబర్లపై దాడి, నిరసనకారులు–నిహాంగ్ సిక్కులకు మధ్య ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుతుండటం మహిళల భద్రతకు ప్రమాదంగా మారింది. ఒక యువతిపై లైంగిక వేధింపులకు ప్రయత్నిస్తున్న వీడియో బయటకు రావడం మరింత ఆందోళనకు గురిచేసింది. పేపర్ లీక్ అంశాలతో పాటు మతం, ప్రాంతీయ ఉద్యమాలు, రాజకీయ అంశాలు ప్రస్తావనకు వస్తుండటం చూస్తే ఉద్యమం అసలు లక్ష్యం బలహీనపడుతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై గత కొద్ది రోజులుగా జంతర్‌మంతర్ దగ్గర విద్యార్థులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. చలో పార్లమెంట్ ముట్టడి సందర్భంగా విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీఛార్జ్ నిర్వహించారు. దీంతో చాలా మంది బాలికలకు తీవ్ర గాయాలయ్యాయి. పలువురి పరిస్థితి విషమంగా కూడా మారింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి. దీంతో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులకు మద్దతు లభించింది. సినీ, క్రికెటర్లు, విపక్ష రాజకీయ నాయకుల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది. ఈ క్రమంలో తాజాగా జంతర్‌మంతర్ దగ్గర కిలోమీటర్ దూరంలో ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరాకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. మరోవైపు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు సంతాపంగా గాంధీ స్మృతి వనం దగ్గర నివాళులర్పించారు. విద్యార్థులకు ఇండియా కూటమి అండగా ఉంటుందని రాహుల్ గాంధీ ప్రకటించారు. ఇదంతా కూడా కాంగ్రెస్ ఉద్యమాన్ని తన గుప్పిట్లోకి తీసుకుని పోయే యత్నంగా గోచరిస్తున్నది. గత రెండు నెలలుగా పెద్దగా పట్టించుకోని కాంగ్రెస్ అకస్మాత్తుగా ఇప్పుడు ముందువరసలోకి రావడానికి యత్నిస్తోంది. బిజెపి కూడా ఇంతకాలం తాత్సారం చేస్తూ వచ్చింది. పరీక్షల్లో అక్రమాల ఆరోపణలు, పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక పరిపాలనా మార్పులు చేపట్టింది. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న వినీత్ జోషిని ఆ పదవి నుంచి తప్పిస్తూ, ఆయన స్థానంలో నరేశ్ పాల్ గంగ్వార్ ను నియమించింది. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి కేంద్ర ప్రభుత్వం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజస్థాన్ విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన గంగ్వార్, కేంద్రంతో పాటు రాజస్థాన్ ప్రభుత్వంలో కూడా పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా కూడా సేవలందించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీక్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సజిపి ప్రధాన డిమాండ్‌గా పెట్టుకుంది. కానీ కేంద్రం ఈ డిమాండ్‌ను పక్కన పెట్టింది. ప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఈ నిరసనలో పాల్గొని నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. దీంతో ఉద్యమం మరింత ఉధృతమైంది. జూలై 20న 'చలో పార్లమెంట్' కార్యక్రమానికి పిలుపునివ్వగా, నిరసనకారులు, ఢిల్లీ పోలీసుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల అనంతరం కేంద్ర ప్రభుత్వం పలుమార్లు సిజిపి ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించింది. అయితే, కేంద్ర మంత్రులే జంతర్ మంతర్ లేదా నిరసన ప్రాంతానికి సమీపంలోని వేదికకు రావాలని కాక్రోచ్ పార్టీ స్పష్టం చేసింది. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వరుస చర్యలు తీసుకుంటుండగా, రానున్న రోజుల్లో ఈ అంశంపై మరిన్ని కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఉద్యమం పక్కదాని పట్టకుండా, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా చూసుకోవాల్సన బాధ్యత అభిజిత్ దీప్కేతో పాటు, ఆయన అనుచరులపై ఉంది.

### నీట్ ఉద్యమం విజయం..! ధర్మేంద్ర ప్రధాన్

# రాజీనామా

యువత భావోద్వేగాలు, ఆకాంక్షలను గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా నెలకొన్న పరిణామాలు తనను తీవ్రంగా కలిచివేశాయని పేర్కొన్న ప్రధాన్, ఈ నిర్ణయం వ్యక్తిగత ప్రతిష్ఠ కోసం కాదని, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తీసుకున్న బాధ్యతాయుతమైన చర్య అని స్పష్టం చేశారు. జంతర్‌మంతర్‌తో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్యార్థులు చేపట్టిన నిరసనలను తాను అత్యంత గంభీరంగా పరిగణించినట్లు తెలిపారు.




తాను నాలుగు దశాబ్దాలుగా విద్యారంగంలో సేవలందిస్తున్నానని గుర్తుచేసిన ఆయన, నీట్ పరీక్షల్లో అక్రమాలు వెలుగులోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించిందని వివరించారు. అనంతరం పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించామని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పరీక్షలు నిర్వహించాయని పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాల నుంచి కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

పరీక్షా వ్యవస్థలో అక్రమాలకు తావులేకుండా చేయడమే తన లక్ష్యమని, ఒక్క ప్రతిభావంతుడికీ అన్యాయం జరగకుండా చూడాలనే ఉద్దేశంతోనే మొదటి రోజు నుంచే బాధ్యతలు నిర్వర్తించానని ప్రధాన్ తెలిపారు. అయితే రీ–ఎగ్జామ్ ఫలితాల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలు, విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనలు తనను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. దేశంలో విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసం నిలబెట్టేందుకు, విద్యార్థులు తిరిగి చదువుపై దృష్టి సారించేలా చేయడానికే తన పదవికి వైదొలుగుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజాసేవ కొనసాగిస్తానని వెల్లడించారు.

**విద్యార్థుల ఉద్యమంతో పెరిగిన ఒత్తిడి**

నీట్ పరీక్షల అక్రమాలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జూన్ నెల నుంచి దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతమయ్యాయి. సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్ష, అనంతరం నిర్వహించిన 'చలో సంసద్' కార్యక్రమాలతో ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చింది. నిరసనల సందర్భంగా జరిగిన లాఠీచార్జీలు, వాంగ్‌చుక్‌ను బలవంతంగా ఆసుపత్రికి తరలించిన ఘటనలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.

పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం విద్యార్థి ప్రతినిధులతో రెండు దఫాల చర్చలు నిర్వహించింది. బాధిత విద్యార్థులకు పరిహారం, నిరసనల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు ఉండవని హామీ ఇవ్వడంతో పాటు పరీక్షా వ్యవస్థలో సంస్కరణలకు చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. అయితే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్‌పై విద్యార్థులు వెనక్కి తగ్గకపోవడంతో ప్రభుత్వంపై ఒత్తిడి మరింత పెరిగింది. చివరకు ఉద్యమ తీవ్రత, విద్యార్థుల పట్టుదల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# యువతకు చట్టసభల

ఒక్క శాతం కూడా లేకపోవడం ప్రజాస్వామ్యానికి తగదన్నారు. యువత రాజకీయాల్లోకి రావడానికి అవకాశాలు విస్తరించేలా తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్నట్లు ప్రకటించారు.

శనివారం రాత్రి హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు నివాళిగా నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో సీఎం పాల్గొని ప్రసంగించారు.

దేశంలోని కొన్ని ప్రజాస్వామ్య దేశాల్లో 18 ఏళ్లు నిండిన యువత చట్టసభల్లోకి వెళ్లే అవకాశం కల్పిస్తున్నారని, సింగపూర్‌లో 21 ఏళ్లకే ప్రధాని అయ్యే అవకాశమూ ఉందని గుర్తు చేశారు. కానీ భారతదేశంలో ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే కనీస వయస్సు 25 సంవత్సరాలు ఉండాలని నిబంధన ఉండడం యువతకు అన్యాయమని వ్యాఖ్యానించారు.

ఆగస్టు తొలి వారంలో తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, 21 ఏళ్లు నిండిన యువత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసేలా రాజ్యాంగ సవరణ కోరుతూ తీర్మానం




ఆమోదిస్తామని తెలిపారు. అనంతరం ఆ తీర్మానాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పంపిస్తామని చెప్పారు. జంతర్‌మంతర్ వద్ద ఉద్యమాలు చేసే యువత గొంతు ఇకపై లోక్‌సభ, రాజ్యసభల్లోనూ వినిపించే రోజులు రావాలని ఆకాంక్షించారు.

**యువత సాధించిన విజయమే**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను దేశ యువత సాధించిన విజయంగా సీఎం అభివర్ణించారు. జెన్–జీ తరం పట్టుదలతో చేసిన పోరాటమే కేంద్ర ప్రభుత్వాన్ని వెనక్కి తగ్గేలా చేసిందన్నారు. యువత ముఖాల్లో విజయం కనిపిస్తోందని, ఈ ఉద్యమం కేవలం ఒక మంత్రి రాజీనామాతో ముగియకూడదని, రాజకీయ నిర్ణయాధికార స్థాయికి యువత చేరుకోవాలని పిలుపునిచ్చారు.

**ఏ పార్టీ ఖాతాలో వేసుకోవద్దు**

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా క్రెడిట్‌ను ఏ రాజకీయ పార్టీ కూడా తమ ఖాతాలో వేసుకోరాదని సీఎం స్పష్టం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఉద్యమానికి మద్దతు ఇవ్వడంతో కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి వచ్చిందన్నారు.

**పరిహారం.. కేసుల ఉపసంహరణ**

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగిన పరిహారం ప్రకటించాలని సీఎం డిమాండ్ చేశారు. అలాగే నీట్ అక్రమాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన విద్యార్థులపై నమోదైన కేసులను సోమవారం లోగా ఎత్తివేయాలని కేంద్రాన్ని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కేంద్రం మరిన్ని సంస్కరణలకు ముందుకు రావాలని ఆయన సూచించారు.

# రహదారి భద్రతపై తెలంగాణ

నడిపే సమయంలో మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని, డ్రైవింగ్‌పై పూర్తి దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. రోడ్డు భద్రతలో పాదచారులు, వాహనదారులు ఇద్దరికీ సమాన బాధ్యత ఉందని పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ సంకేతాలను గౌరవించడం, నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల భద్రత కోసం ప్రతి ప్రయాణాన్ని జాగ్రత్తగా కొనసాగించాలని సూచించారు."నిబంధనలు పాటించండి... క్షేమంగా ఇంటికి చేరుకోండి" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ, రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ పోలీసులు మరోసారి గుర్తు చేశారు. సురక్షితమైన రహదారులు, సురక్షితమైన ప్రజలు, సురక్షితమైన దేశ నిర్మాణానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడమే కాకుండా ప్రాణాలను కాపాడుకోవచ్చని పోలీసులు పేర్కొన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు కారణమవుతుందని హెచ్చరిస్తూ, రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో భాగం చేసుకోవాలని సూచించారు.

# ఎల్-నీనోకు ముందస్తు

తగ్గినప్పటికీ.. రాబోయే వంద రోజుల పాటు తాగునీటి కొరత రాకుండా సమగ్ర కార్యాచరణ రూపొందించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 23,455 ఆవాసాల్లో 90% గ్రామాలకు, 145 పట్టణ స్థానిక సంస్థల్లో 140 పట్టణాలకు పూర్తిస్థాయిలో నీరు అందుతోందని వెల్లడించారు. మిగిలిన ప్రాంతాల్లోనూ అంతరాయం లేకుండా చూసేందుకు



నిరంతర పర్యవేక్షణ ఉండాలని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

నీటి సరఫరా వేళల్లో మార్పులు, పైప్‌లైన్ల లీకేజీలు లేదా మరమ్మతుల సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు గ్రామీణ స్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు. దీనికోసం సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాలు, పంచాయతీ కార్యదర్శులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న బోర్‌వెల్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టి, స్థానిక నీటి వనరులను బలోపేతం చేసేందుకు 'జలసిరి' కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి బోర్‌వెల్ వద్ద రీఛార్జ్ పిట్లు, వర్షపు నీటి సంరక్షణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తూ, నీటి పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మిషన్ భగీరథ లబ్ధి పొందని ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో వారం రోజుల్లో పర్యటించి పరిస్థితిపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే తాగునీటి అత్యవసర పనులకు 16వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకోవచ్చని తెలిపిన మంత్రి, నీటి సరఫరా పురోగతిపై ప్రతి 15 రోజులకోసారి సమీక్షిస్తానని.. ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా చూడటంలో నిర్లక్ష్యం లేదా అలసత్వం వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# సేవే నిజమైన రాజకీయం

దీక్షతో ఉద్యమాన్ని విజయవంతం చేశారని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత తమ వ్యక్తిగత భవిష్యత్తును పక్కనబెట్టి ఉద్యమంలో పాల్గొనడం వల్లే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల కోసం బాధ్యతాయుతంగా పనిచేయవచ్చని హరీశ్‌రావు అన్నారు. దేవాదుల ప్రాజెక్టు పంపులను ప్రారంభించేందుకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందేలా చేశామని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం పాత్ర అని వ్యాఖ్యానించారు.నేటి యువత సంకల్పిస్తే వ్యవస్థల్లో మార్పు తీసుకురాగలదని ఆయన అన్నారు. ప్రశ్నించే యువత ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుందని పేర్కొంటూ, ఇటీవల యువత ఉద్యమాల ప్రభావంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చిన పరిణామాన్ని ఉదాహరణగా ప్రస్తావించారు. కృత్రిమ మేధస్సు సమాచారం అందించగలదే తప్ప, మానవత్వంతో కూడిన ఆలోచనలకు ప్రత్యామ్నాయం కాదని అన్నారు. ప్రజాప్రతినిధులు ప్రతి ప్రభుత్వ ఫైలు వెనుక ఒక కుటుంబం, ఒక మనిషి జీవితం ఉంటుందనే బాధ్యతతో వ్యవహరించాలని హరీశ్‌రావు సూచించారు. పదవులు శాశ్వతం కావని, ప్రజలకు చేసిన సేవ మాత్రమే చిరస్థాయిగా నిలుస్తుందని చెప్పారు. యువత ప్రేక్షకులుగా కాకుండా బాధ్యతగల పౌరులుగా దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, అధికారం కోసం కాదు ప్రజాసేవ కోసం నాయకత్వాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు.



# విద్యాశాఖ పగ్గాలు

కావడంతో ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖలో పరిపాలనా కొనసాగింపునకు భంగం కలగకుండా ఉండేందుకు ప్రహ్లాద్ జోషికి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.విద్యా రంగంలో కీలక విధాన నిర్ణయాలు, పరీక్షల నిర్వహణ, సంస్కరణల అమలు వంటి అంశాల్లో ఇకపై ప్రహ్లాద్ జోషి నాయకత్వంలో విద్యాశాఖ ముందుకు సాగనుంది. పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించే వరకు ఆయన ఈ బాధ్యతలను నిర్వహించనున్నారు.

# తెలంగాణ బీజేపీ సంస్థాగత

ఎన్.రామచందర్ రావు సహా ముఖ్య నాయకులు, పదాధికారులు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు.కార్యాచరణకు పదునురాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న పార్టీ సంస్థాగత కార్యక్రమాల పురోగతిని ఈ సందర్భంగా సునీల్ బన్సల్ సమీక్షించారు. రానున్న రోజుల్లో క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజా ఉద్యమాల రూపురేఖలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాల నుంచి మండల, గ్రామ స్థాయి వరకు పార్టీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన వ్యూహాలపై నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ప్రజా సమస్యలపై సమరానికి పిలుపు పార్టీ సిద్ధాంతాలను, భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని పార్టీ నాయకత్వం శ్రేణులకు పిలుపునిచ్చింది. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ పార్టీ విస్తరణకు సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.

# తెలంగాణలో జనసేన బలోపేతమే లక్ష్యం

**చేవెళ్లలో కార్యకర్తల సమావేశం**
**పవన్ పిలుపే కార్యకర్తల కర్తవ్యం**
**యువత ముందుకు రావాలని పిలుపు**



**చేవెళ్ల, జూలై 25 (మన విశ్వం):** తెలంగాణలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలంతా నడుం బిగించాలని పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ పిలుపునిచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమావేశం శనివారం చేవెళ్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలను కర్తవ్యంగా భావించి ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంపై పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేకమైన అభిమానం ఉందని తాళ్లూరి రామ్ అన్నారు. రాష్ట్ర సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతంలో వేలాది మంది సాధకులు, లక్షలాది మంది ఉద్యములు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారే జనసేనకు మూలస్తంభాలని చెప్పారు.

2014 నుంచి పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. యువత రాజకీయాల్లోకి రావాలని, సామాన్య ప్రజల నాయకులుగా ఎదగాలని పవన్ కళ్యాణ్ ఎప్పటి నుంచో పిలుపునిస్తున్నారని గుర్తు చేశారు. ఆ ఆలోచనలతో పార్టీలో చేరిన యువత నేడు నాయకత్వ స్థాయికి ఎదగడం సంతోషకరమని అన్నారు. చేవెళ్లకు చెందిన ప్రజీత్ గౌడ్, తనూజా రెడ్డి వంటి యువ నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ముందుకు సాగుతున్నారని తాళ్లూరి రామ్ పేర్కొన్నారు. మహిళలు, యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడం పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

జనసేన ప్రచార కార్యదర్శి సాగర్ ఆర్.కె. నాయుడు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఒక్కడిగా ప్రారంభించిన ఉద్యమం నేడు లక్షలాది మంది కార్యకర్తల ఉద్యమంగా మారిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యమని, కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. 2014 నుంచి పార్టీ జెండాను మోస్తూ సేవలందిస్తున్న కార్యకర్తలను అభినందించారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక యువకులు జనసేన పార్టీలో చేరగా, తెలంగాణలో పార్టీ విస్తరణకు సమిష్టిగా కృషి చేయాలని నాయకత్వం పిలుపునిచ్చింది.

# ఆగస్టు 15లోపు లక్ష ఇంకుడు గుంతలు

- **లక్ష్య సాధనపై సీతక్క ఆదేశాలు**
- **జలసిరి పనుల్లో వేగం పెంచాలి**
- **గ్రామసభలతో అభివృద్ధికి ప్రాధాన్యం**



**హైదరాబాద్, జూలై 25 (మన విశ్వం ):** రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15వ తేదీలోపు లక్ష ఇంకుడు గుంతల నిర్మాణాన్ని పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ లక్ష్యాన్ని అత్యుత్తమంగా సాధించిన అధికారులు, గ్రామ పంచాయతీలు, ప్రజాప్రతినిధులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా సన్మానిస్తామని ప్రకటించారు. జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంగా పూర్తి చేయాలని సూచించారు. ఆగస్టు 7వ తేదీ నుంచి జిల్లాల వారీగా స్వయంగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తానని మంత్రి తెలిపారు. ప్రతి జిల్లాలో పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. పనుల్లో అలసత్వం ప్రదర్శించకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు. ప్రతి సోమవారం, మంగళవారం, బుధవారం గ్రామసభలను తప్పనిసరిగా నిర్వహించి వీబీ జీ రాంజీ పరిధిలోని 318 రకాల పనులను గ్రామాల అవసరాలకు అనుగుణంగా గుర్తించి వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. గ్రామసభల ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి గ్రామాభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన అమలు చేయాలని, ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పంటకు పంటకుంట, ప్రతి గ్రామానికి ఊటకుంట, బోర్‌వెల్ రీచార్జ్ వంటి నీటి సంరక్షణ పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రి పేర్కొన్నారు. మండల స్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు మిషన్ భగీరథ సహాయ ఇంజినీర్, పంచాయతీరాజ్ సహాయ ఇంజినీర్, మండల అభివృద్ధి అధికారి, అదనపు కార్యక్రమ అధికారి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సచివాలయం నుంచి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, కమిషనర్ దివ్య దేవరాజన్, ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మితో కలిసి జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, ప్రధాన కార్యనిర్వహణ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో మంత్రి వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీబీ జీ రాంజీ అమలు, తెలంగాణ జలసిరి పనులు, గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు నీటి సంరక్షణ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను శాస్త్రీయంగా రూపొందించి, జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు సమన్వయంతో పనిచేస్తూ జల సంరక్షణ, ఉపాధి కల్పన, గ్రామాభివృద్ధి అనే మూడు ప్రధాన లక్ష్యాలను విజయవంతంగా సాధించాలని అధికారులకు సూచించారు.

# గ్రామీణ రోడ్లకు కొత్త ఊపు

- **హ్యామ్ పనులకు వేగం**
- **ఆగస్టులో పనుల ప్రారంభం**
- **నాణ్యతపై మంత్రి ఆదేశం**



**హైదరాబాద్, జూలై 25 (మన విశ్వం ):** గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాలకు ఏమాత్రం తీసిపోని రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తెలిపారు. అత్యాధునిక హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) ద్వారా గ్రామీణ రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని చెప్పారు. శనివారం సచివాలయంలో హ్యామ్ రోడ్ల పురోగతిపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామానికి నాణ్యమైన రోడ్డు అనుసంధానం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. హ్యామ్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 6,703 గ్రామాల్లో 18,472 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణాన్ని చేపడుతున్నామని వెల్లడించారు. తొలి విడతలో 2,678 గ్రామాల్లో 7,450 కిలోమీటర్ల మేర రోడ్ల విస్తరణ, పునర్నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రస్తుత రహదారుల ఆధునీకరణకే తొలి విడతలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. దశాబ్దాలుగా రవాణా సౌకర్యం లేని 179 గ్రామాలకు తొలిసారిగా 934 కిలోమీటర్ల మేర బీటీ, సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ అమలు చేస్తున్న హ్యామ్ విధానాన్ని దేశవ్యాప్తంగా ఆసక్తిగా పరిశీలిస్తున్నారని, అందుకే మార్గదర్శకాలను సమగ్రంగా రూపొందించినట్లు చెప్పారు. ఆర్బీఐ అనుమతులు వచ్చే వారంలో పూర్తయ్యే అవకాశం ఉందని, ఆగస్టు 15 నాటికి కాంట్రాక్టు ఒప్పందాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒప్పందాలు పూర్తికాగానే కాంట్రాక్టర్లు వెంటనే పనులు ప్రారంభించాలని మంత్రి స్పష్టం చేశారు. టెండర్లు పొందడంలో చూపిన ఉత్సాహాన్ని పనులు పూర్తి చేయడంలోనూ చూపాలని సూచించారు. గతంలో సింగిల్ రోడ్లు ఉన్న చోట కూడా భారీ వాహనాలు సులభంగా వెళ్లేలా నాణ్యమైన రహదారులు నిర్మించాలని ఆదేశించారు.

పనుల్లో జాప్యం లేకుండా భూసమీకరణ, చెట్ల తొలగింపు వంటి అంశాలను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సర్క్యులర్ జారీ చేయాలని మంత్రి సూచించారు. సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించడంతో పాటు అటవీ ప్రాంతాల్లో ఎదురయ్యే సమస్యలను స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని చెప్పారు. హ్యామ్ రోడ్ల నిర్మాణంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని మంత్రి సీతక్క కాంట్రాక్టర్లకు సూచించారు. గ్రామీణ రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ టవర్స్‌పై సందేహాల నివృత్తికి హెల్ప్‌లైన్ ప్రారంభం

- **040-24603572 నంబర్‌కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని మంత్రి పొంగులేటి వెల్లడి**
- **దరఖాస్తుకు ఆధార్ ఒక్కటే సరిపోతుందని స్పష్టీకరణ**
- **యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారానే రూ.10 వేల ఈఎండీ చెల్లించాలని సూచన**



**హైదరాబాద్, జూలై 25 (మన విశ్వం ):** హైదరాబాద్ మహానగరంలోని పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు గౌరవప్రదమైన సొంతింటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ పథకంపై ప్రజల్లో ఎలాంటి అపోహలు, సందేహాలు లేకుండా ప్రత్యేక కాల్ సెంటర్ హెల్ప్‌లైన్‌ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార--పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ప్రారంభించారు. హౌసింగ్ బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ హెల్ప్‌లైన్ ద్వారా పథకానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ టవర్స్‌కు సంబంధించిన దరఖాస్తు విధానం, అర్హతలు, చెల్లింపులు, కేటాయింపు విధానం తదితర వివరాల కోసం ప్రజలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య 040-24603572 నంబర్‌కు నేరుగా ఫోన్ చేసి అధికారిక సమాచారం తెలుసుకోవాలని మంత్రి సూచించారు. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, తెలుగు, హిందీ, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో సమాచారం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో 7,680 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి తెలిపారు. దరఖాస్తుదారులు తాము నివసిస్తున్న నియోజకవర్గంలోనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మీ సేవ కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్, వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ క్యూర్ పరిధిలో పదేళ్లుగా నివసిస్తున్న, వార్షిక కుటుంబ ఆదాయం రూ.6 లక్షల వరకు ఉన్న కుటుంబాలు ఈ పథకానికి అర్హులని మంత్రి వివరించారు. ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తును స్వీకరిస్తామని, అర్హత సాధించిన కుటుంబానికి ఒక ఫ్లాట్ మాత్రమే కేటాయిస్తామని చెప్పారు. దరఖాస్తుదారు లేదా కుటుంబ సభ్యుల పేరుపై ఓఆర్ఆర్, క్యూర్ పరిధిలో ఇల్లు, ఫ్లాట్ లేదా స్థలం ఉండకూడదని స్పష్టం చేశారు. దరఖాస్తు సమయంలో ఆధార్ నంబర్ మాత్రమే నమోదు చేస్తే సరిపోతుందని, కులం, ఆదాయం తదితర ధ్రువీకరణ పత్రాలను అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. అర్హత నిర్ధారణ, లాటరీ ప్రక్రియ సమయంలో అవసరమైన పత్రాలను సమర్పించవచ్చని చెప్పారు. దరఖాస్తు సమయంలో రూ.10 వేల ఈఎండీని యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారానే చెల్లించాలని, ఫ్లాట్ రాకపోతే అదే బ్యాంకు ఖాతాకు మొత్తం తిరిగి జమ అవుతుందని స్పష్టం చేశారు. ఈ పథకం కింద 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక పడకగది, హాలు, వంటగదితో కూడిన ఫ్లాట్లను నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో ఫ్లాట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందని, ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీతో పాటు 20 నుంచి 25 గజాల అవిభాజ్య స్థల హక్కును లబ్ధిదారుడి పేరుతో నమోదు చేస్తుందని చెప్పారు. లబ్ధిదారుడు కేవలం రూ.6 లక్షలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వి.పి. గౌతమ్, హౌసింగ్ బోర్డు ప్రధాన కార్యనిర్వహణాధికారి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ ఫ్లైఓవర్ ప్రారంభం



- **నల్లగొండలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం**
- **మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**
- **రవాణా, వాణిజ్యాభివృద్ధికి కొత్త ఊతం**

**నల్లగొండ, జూలై 25 (మన విశ్వం ):** నల్లగొండ పట్టణ అభివృద్ధిలో మరో కీలక ఘట్టంగా నార్కట్‌పల్లి--అద్దంకి--మేదరమెట్ల జాతీయ రహదారిపై మర్రిగూడ జంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు. ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడంతో నల్లగొండ పట్టణవాసులతో పాటు ఈ మార్గంలో నిత్యం ప్రయాణించే వేలాది మంది వాహనదారులకు ట్రాఫిక్ రద్దీ నుంచి గణనీయమైన ఉపశమనం లభించనుంది. అత్యంత రద్దీగా ఉండే మర్రిగూడ జంక్షన్‌లో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రవాణా మరింత సులభతరం కానుంది. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన ప్రయాణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించినట్లు అధికారులు తెలిపారు. పెరుగుతున్న వాహనాల రాకపోకలకు అనుగుణంగా ఆధునిక మౌలిక వసతులను కల్పించడంలో ఈ ప్రాజెక్టు కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రహదారి వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ ఫ్లైఓవర్ వల్ల నల్లగొండ ప్రాంత ఆర్థిక, వాణిజ్య కార్యకలాపాలకు మరింత ఊతం లభించనుందని అధికారులు అభిప్రాయపడ్డారు. రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో వ్యాపార కార్యకలాపాలు వేగవంతమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఫ్లైఓవర్ ప్రారంభంతో ప్రాంతీయ ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నల్లగొండను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# బాలల హక్కులపై అవగాహన




- **న్యాయ సేవలపై సదస్సు**
- **ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ**
- **బాలల రక్షణకు సమన్వయం**

**ఆదిలాబాద్, జూలై 25 (మన విశ్వం ):** జిల్లా చట్టపరమైన సేవల సంస్థ ఆధ్వర్యంలో 'నాల్సా బాలల స్నేహపూర్వక న్యాయ సేవలు'పై అవగాహన సదస్సు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బాలల రక్షణ అధికారుల ఓరియెంటేషన్ కార్యక్రమం శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే. ప్రభాకర్ రావు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, చట్టపరమైన సేవలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ఉపాధ్యాయులు, బాలల రక్షణ అధికారుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. బాలలకు అవసరమైన న్యాయ సహాయం, రక్షణ వ్యవస్థలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో బాలల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, బాలల హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ప్రతి అంశాన్ని చట్టబద్ధంగా పరిష్కరించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి బాలుడు భద్రతతో కూడిన విద్యా వాతావరణంలో చదివేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాలల రక్షణ చట్టాలు, న్యాయ సేవల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన విధానాలపై ప్రధానోపాధ్యాయులు, బాలల రక్షణ అధికారులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్, బాలల సంరక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, బాలల రక్షణ అధికారులు పాల్గొన్నారు. బాలల హక్కుల పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. బాలల సంక్షేమం, రక్షణ, న్యాయ సహాయ సేవలను ప్రతి చిన్నారికి చేరవేయాలన్న లక్ష్యంతో జిల్లా చట్టపరమైన సేవల సంస్థ పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణలో సమాజం, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు భాగస్వాములై పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

# చెర్లపల్లిలో భద్రతా మాక్ డ్రిల్ నిర్వహించిన పోలీసులు

- **గెయిల్ ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లపై సమగ్ర తనిఖీలు**
- **అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిబ్బందితో సమన్వయం**
- **ప్రజల భద్రతే లక్ష్యంగా అప్రమత్తత, సిద్ధతపై ప్రత్యేక దృష్టి**



**మేడ్చల్--మల్కాజిగిరి, జూలై 25 (మన విశ్వం ):** ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కీలక మౌలిక సదుపాయాల రక్షణలో భాగంగా చెర్లపల్లిలోని గెయిల్ ప్రాంగణంలో మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో శనివారం భద్రతా మాక్ డ్రిల్ నిర్వహించారు. అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం, భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు.

మాక్ డ్రిల్ సందర్భంగా గెయిల్ సంస్థలోని కీలక విభాగాలు, సున్నితమైన ప్రాంతాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, భద్రతా పరికరాలు, పరిసర ప్రాంతాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రమాణాల అమలుపై సమీక్ష నిర్వహిస్తూ అవసరమైన జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన సమయంలో వేగంగా స్పందించే విధానాలపై భద్రతా సిబ్బందితో పోలీసులు సమన్వయం సాధించారు. ఘటనల సమయంలో అనుసరించాల్సిన కార్యాచరణ, సమాచార వ్యవస్థ, రక్షణ చర్యలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాలపై అవగాహన కల్పించారు. కీలక సంస్థల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతర అప్రమత్తత అవసరమని అధికారులు పేర్కొన్నారు. ఇలాంటి మాక్ డ్రిల్ల ద్వారా సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజల భద్రత, ప్రభుత్వ కీలక సంస్థల రక్షణ కోసం పోలీసు శాఖ ఎప్పటికప్పుడు భద్రతా చర్యలను సమీక్షిస్తూ అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల సహకారం కూడా భద్రతా వ్యవస్థ బలోపేతానికి ఎంతో అవసరమని సూచించారు. అప్రమత్తత, సమన్వయం, సిద్ధత అనే మూడు అంశాలే సమర్థవంతమైన భద్రతకు బలమైన స్తంభాలని అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కీలక సంస్థల్లో ఇలాంటి భద్రతా మాక్ డ్రిల్లను కొనసాగిస్తూ ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.

## జాతీయ రహదారి భూసేకరణపై విచారణ



- రైతుల అభ్యంతరాల స్వీకరణ
- చట్టప్రకారం న్యాయం చేస్తాం
- కలెక్టర్ సత్యప్రసాద్ హామీ

**జగిత్యాల, జూలై 25 (మన విశ్వం ):** జాతీయ రహదారి--563 విస్తరణలో భూములు కోల్పోయిన రైతుల సమస్యల పరిష్కారానికి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం ఆర్బిట్రేషన్ విచారణ నిర్వహించారు. ఎనిమిది గ్రామాలకు చెందిన 162 మంది రైతుల నుంచి అభ్యంతరాలు, వినతులను స్వీకరించి వారి వాదనలను పూర్తిగా ఆలకించారు. జాతీయ రహదారి విస్తరణలో భూసేకరణకు సంబంధించి పరిహారం, భూముల విలువ, ఇతర అంశాలపై రైతులు తమ అభిప్రాయాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి రైతుకు తన వాదనను వినిపించే అవకాశం కల్పిస్తూ విచారణను పారదర్శకంగా నిర్వహించారు. రైతులు వ్యక్తం చేసిన ప్రతి అంశాన్ని చట్టపరమైన నిబంధనల ప్రకారం పరిశీలిస్తామని కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. న్యాయబద్ధమైన అంశాలకు పూర్తి ప్రాధాన్యం ఇస్తూ రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

భూసేకరణ ప్రక్రియలో రైతుల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ముందుకు సాగాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి అభ్యంతరాన్ని సమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ రహదారి విస్తరణతో ప్రాంతీయ రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. అదే సమయంలో భూములు కోల్పోయిన రైతుల ప్రయోజనాలను కూడా సమానంగా పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. విచారణ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు, జాతీయ రహదారి సంస్థ ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా, న్యాయబద్ధంగా పూర్తి చేసి రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

## నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి: కలెక్టర్ బి. సత్యప్రసాద్



- మెట్‌పల్లిలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్
- అమ్మక్కపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన పనులపై సమీక్ష
- నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశం

**జగిత్యాల, జూలై 25 (మన విశ్వం ):** మెట్‌పల్లి పట్టణ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి భవనంతో పాటు అమ్మక్కపేట అర్బన్ కాలనీలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాన్ని సందర్శించిన కలెక్టర్, నిర్మాణంలో వినియోగిస్తున్న సామగ్రి నాణ్యత, చేపడుతున్న పనుల తీరుపై ఆరా తీశారు. ప్రతి పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడవద్దని స్పష్టం చేశారు. పనులు పూర్తయిన తర్వాత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

అమ్మక్కపేట అర్బన్ కాలనీలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. గ్రామీణ ప్రజలకు ప్రాథమిక స్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఈ ఆరోగ్య కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. భవనం నిర్మాణంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల పురోగతిని అధికారులు ఎప్పటికప్పుడు పర్య వేక్షిస్తూ జాప్యానికి తావులేకుండా చూడాలని సూచించారు. ప్రజాధనం వినియోగిస్తున్నందున ప్రతి రూపాయికి తగిన ఫలితం వచ్చేలా పనులు నిర్వహించాలని పేర్కొన్నారు.ఆ సుపత్రులు, ఆరోగ్య కేంద్రాల నిర్మాణం పూర్తయితే పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువవు తాయని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఆరోగ్య రంగంలో చేపడుతున్న అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్‌కు నిర్మాణ పనుల పురోగతి, పూర్తిచే యాల్సిన మిగిలిన పనులపై వివరాలు అంద జేశారు. పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.

# చింతలపేట హత్య కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించాలి: బక్కి వెంకటయ్య


- కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్
- హత్యకు గురైన కర్రె సునీత కుటుంబాన్ని పరామర్శించిన బక్కి వెంకటయ్య
- బాధిత కుటుంబానికి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని అధికారులకు ఆదేశం



**జగిత్యాల, జూలై 25 (మన విశ్వం ):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెట్‌పల్లి మండలం చింతలపేట గ్రామానికి వెళ్లి హత్యకు గురైన కర్రె సునీత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఘటనకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులతో పాటు అధికారులను అడిగి తెలుసుకున్నారు. చింతలపేటలో జరిగిన హత్య అత్యంత దారుణమైన ఘటన అని బక్కి వెంకటయ్య అన్నారు. ఈ కేసులో నిందితులకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నిందితులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోకుండా దర్యాప్తును వేగంగా పూర్తి చేసి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.ఈ కేసు విచారణను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ నేరుగా పర్యవేక్షిస్తుందని బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు కమిషన్ నిరంతరం అనుసరిస్తుందని పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం అందాల్సిన పరిహారం, పునరావాసం, ఇందిరమ్మ ఇల్లు, పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశాలు, ఉద్యోగ అవకాశాలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సకాలంలో అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.గత వారం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధిత కుటుంబానికి రూ.4,12,500 పరిహారం అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. మిగిలిన ప్రభుత్వ సహాయ చర్యలను కూడా త్వరితగతిన పూర్తి చేసి కుటుంబానికి పూర్తి స్థాయిలో అండగా నిలవాలని బక్కి వెంకటయ్య ఆదేశించారు. ఈ సందర్భంగా సంబంధిత పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని బక్కి వెంకటయ్య అధికారులకు సూచించారు.

# నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- మర్రిగూడ జంక్షన్‌లో రూ.65 కోట్లతో నిర్మించిన ఫ్లైఓవర్ ప్రారంభం
- ఔటర్ రింగ్ రోడ్డు, తాగునీటి పథకాలకు భారీ నిధుల ప్రతిపాదనలు
- రాష్ట్ర రహదారులను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడి



**నల్గొండ, జూలై 25 (మన విశ్వం):** నల్గొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండలోని మర్రిగూడ జంక్షన్ వద్ద రూ.65 కోట్ల వ్యయంతో నిర్మించిన ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నగర అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మర్రిగూడ జంక్షన్ ఫ్లైఓవర్‌ను హైదరాబాద్‌లోని ఆధునిక ఫ్లైఓవర్ల తరహాలో అందమైన పెయింటింగ్స్, కళాకృతులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దామని మంత్రి తెలిపారు. ఈ ఫ్లైఓవర్‌తో నగరంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గడంతో పాటు ప్రయాణికులకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ప్రమాదాల నివారణతో పాటు నగర సౌందర్యం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.నల్గొండ నగరంలో ట్రాఫిక్ రద్దీ, కాలుష్య సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ.750 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే భారీ వాహనాలు నగం˘ంలోకి రాకుండా మళ్లించ డంతో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందని, నగరాభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. నల్గొండ చుట్టుపక్కల గ్రామాల్లో మట్టి రోడ్లు లేకుండా పూర్తిగా సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు రూ.300 కోట్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అలాగే నల్గొండ పట్టణ తాగునీటి పథకానికి శంకుస్థాపన చేయడంతో పాటు మరో రూ.290 కోట్ల ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. త్వరలో రైల్వే ట్రాక్ వద్ద మరో ఫ్లైఓవర్ నిర్మాణాన్ని కూడా చేపడతామని వెల్లడించారు.

రాష్ట్రంలో రహదారులు, భవనాల శాఖను దేశానికే ఆదర్శంగా నిలిపే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ప్రతి మండల కేంద్రాన్ని జిల్లా కేంద్రంతో అనుసంధానించేలా డబుల్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యుత్తమ నష్టపరిహారం అందించామని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంక్షేమం, పారదర్శకతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, నల్గొండను రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువశక్తి విజయమే: వేముల ప్రశాంత్ రెడ్డి

- విద్యార్థుల ఉద్యమం ముందు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని వ్యాఖ్య
- పరీక్షల వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టాలని డిమాండ్
- ప్రజాస్వామ్యంలో యువత గొంతుకే అంతిమ తీర్పని వెల్లడి




**బాల్కొండ, జూలై 25 (మన విశ్వం ):** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువత సాధించిన ప్రజాస్వామ్య విజయమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత రాజకీయాలకు అతీతంగా విద్యా వ్యవస్థలో పారదర్శకత, పరీక్షల నిర్వహణలో జవాబుదారీతనం కోసం చేపట్టిన ఉద్యమం చివరకు ఫలితాన్నిచ్చిందని అన్నారు. యువత మొక్కవోని సంకల్పం ముందు అధికార యంత్రాంగం స్పందించక తప్పలేదని వ్యాఖ్యానించారు.

పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, విద్యార్థుల భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా యువత శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమించిందని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఉద్యమాన్ని అణచివేసేందుకు లాఠీచార్జీలు, భాష్పవాయు గోళాలు, నిర్బంధాలు వంటి చర్యలు చేపట్టినప్పటికీ యువత వెనుకడుగు వేయలేదని చెప్పారు. తమ హక్కుల కోసం నిరంతరం పోరాడి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెప్పిందని పేర్కొన్నారు. అధికారం ఎంత బలంగా కనిపించినా చైతన్యవంతమైన యువత సంకల్పం ముందు తలవంచక తప్పదని ఈ ఉద్యమం మరోసారి నిరూపించిందని ఆయన అన్నారు. యువత ఐక్యపోరాటం ముందు ప్రభుత్వం దిగివచ్చే పరిస్థితి ఏర్పడిందని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఆ ప్రజాస్వామ్య పోరాటానికి లభించిన నైతిక విజయంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఇది దేశ యువత సాధించిన గొప్ప విజయమని అభివర్ణించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో చెప్పిన “దేశం కోసం అవసరం వచ్చినప్పుడు ఇండియా రియాక్ట్ అవుతుంది” అనే మాటలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నేడు దేశ యువత అదే విషయాన్ని మరోసారి సాక్షాత్కరించిందన్నారు. యువత ప్రశ్నించడం ప్రారంభిస్తే అధికార వ్యవస్థలు జవాబుదారీతనం వహించక తప్పదని, ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకే అంతిమ తీర్పని వ్యాఖ్యానించారు. చదువుకున్న యువత ఉద్యోగాల కోసమే కాకుండా దేశ భవిష్యత్తు కోసం కూడా పోరాడుతుందని ఈ ఉద్యమం స్పష్టం చేసిందన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు, విద్యా వ్యవస్థ విశ్వసనీయత, పరీక్షల పారదర్శకత వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం సమగ్ర సంస్కరణలు చేపట్టాలని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సమస్యలు మొదలైన వెంటనే బాధ్యతాయుతంగా స్పందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని, విద్యార్థుల ఆవేదనను నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయని విమర్శించారు. ఇకపై ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో ఏ విద్యార్థి కూడా పరీక్షల అవకతవకల కారణంగా నష్టపోకుండా పారదర్శకమైన పరీక్షల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒక వ్యక్తి రాజీనామాతో ఈ అంశం ముగిసిపోదని, దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థుల్లో సంపూర్ణ విశ్వాసం నెలకొనే వరకు సంస్కరణలు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా పోరాడితే మార్పు సాధ్యమేననే నమ్మకాన్ని ఈ ఉద్యమం దేశ ప్రజల్లో మరింత బలపరిచిందని వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు.

# రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారాన్ని నమ్మొద్దు

- రెండున్నరేళ్లలో 40 శాతం పెరిగిన ఫ్లాట్ల విక్రయాలు
- హైదరాబాద్ పురోగతికి రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వ పిలుపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, జులై 25 (మన విశ్వం ):** రాష్ట్రంలో, ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందంటూ కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, అలాంటి అసత్యాలను ప్రజలు ఎవరూ నమ్మవద్దని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో టీవీ9 తెలుగు న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'స్వీట్ హోమ్ రియల్ ఎస్టేట్ ఎక్స్‌పో'ను ఆయన శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రియల్ ఎస్టేట్ సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. గత పదేళ్ల పాలనతో పోలిస్తే ఈ రెండున్నరేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనలోనే రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పుంజుకుందని మంత్రి స్పష్టం చేశారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వంపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారని, అయితే వారి ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని కొట్టిపారేశారు. గడిచిన రెండున్నరేళ్లలో దాదాపు 15 నుంచి 20 శాతం వరకు రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి సాధించిందని, ఫ్లాట్ల విక్రయాలు ఏకంగా 40 శాతం వరకు వృద్ధి చెందాయని గణాంకాలతో వివరించారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో పెరిగిన డాక్యుమెంట్ల సంఖ్య మరియు ఆదాయమే ఈ అద్భుతమైన వృద్ధికి ప్రత్యక్ష నిదర్శనమని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారదర్శక విధానాల వల్లే రియల్ ఎస్టేట్ రంగంలో ఈ తరహా వృద్ధి సాధ్యమైందని చెప్పారు. ప్రపంచంలోనే సుందర నగరంగా గుర్తింపు పొందిన హైదరాబాద్‌ను రియల్ ఎస్టేట్ పరంగా కూడా మరిన్ని ఎత్తులకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.



హైదరాబాద్‌ను మరింత సుందరంగా, వేగవంతంగా అభివృద్ధి చేయడానికి రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు, బిల్డర్లు ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించాలని మంత్రి కోరారు. ఇళ్లు, ఫ్లాట్లు కొనుగోలు చేసే ప్రజల నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత సంస్థలపై ఉందన్నారు. కొనుగోలుదారులకు సకాలంలో నాణ్యమైన ఫ్లాట్లను అందించి, వారి అభిమానాన్ని చూరగొనాలని ఆయన రియల్టర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, టీవీ9 నెట్‌వర్క్ వైస్ ప్రెసిడెంట్ నరసింహాచారిలతో పాటు పలువురు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్లు మరియు పెద్ద సంఖ్యలో సందర్శకులు పాల్గొన్నారు. ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన వివిధ రకాల నివాస ప్రాజెక్టుల వివరాలను ప్రతినిధులు మంత్రికి వివరించారు. నగరాభివృద్ధిలో భాగస్వాము లవు తున్న రియల్ ఎస్టేట్ సంస్థలను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

## వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా లోని రెబ్బెన మండలంలోని గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం తొలి ఏకాదశి పురస్కరించుకొని ఆలయ పూజారి నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి విగ్రహాలను సుందరంగా అలంకరించి విశేష అర్చనలు నైవేద్యాలు సమర్పించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## డాక్టర్ కిషోర్ కుమార్ కు ఘన సన్మానం



**హైదరాబాద్, :** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కిషోర్ కుమార్ స్థానిక ప్రముఖులు సభ్యులు సాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కులను పరిరక్షించడంలో మానవ హక్కుల కమిషన్ పాత్ర అత్యంత కీలకమైనదని వివరించారు. బాధితులకు న్యాయం అందించడం హక్కుల పట్ల ప్రజలలో అవగాహన పెంపొందించడం కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశమని విస్తృతంగా తెలియజేశారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పలువురు నాయకులు మరియు సభ్యులు, కొండా వెంకటేష్, సల్లా సతీష్ కుమార్, గిరి మహారాజ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు తలారి తరుణ్ కుమార్, రాంబాబు, దప్పు నరసింహారావు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు మానవ హక్కుల పరిరక్షణకు తమ వంతు సహాయం అందిస్తామని సంస్థ సూచనలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.

## విద్యార్థి సంఘాల పోరాటాల ఫలితమే విద్యాశాఖ మంత్రి రాజీనామా

**- ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి హకీమ్ నవీద్**




**హనుమకొండ, :** గత నెల రోజులుగా దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ తో పాటు దేశవ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థి యువజన పోరాటాలతో నీట్ పేపర్ లీకేజి,అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజినామా డిమాండ్,గత పన్నెండ్లుగా దేశంలో బిజెపి నరేంద్ర మోడీ అమిత్ షా లు అవలంబించిన ఫాసిస్టు విధానాలకు పెద్ద దెబ్బ అని ఏ ఐ ఎఫ్ డి ఎస్, ఏ ఐ ఎస్ బి, పి డి ఎస్ యు, ఏ ఐ డి ఎస్ ఓ, హన్మకొండ జిల్లా కమిటీలు స్పష్టం చేస్తుందని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఫస్ట్ గేట్ వద్ద స్వీట్ పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారుఈ సందర్భంగా ఏ ఐ ఎస్ బి రాష్ట్ర కార్యదర్శి ,హకీమ్ నవీద్, ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్ ఏ ఐ డి ఎస్ ఓ జిల్లా కార్యదర్శి కె వెంకటేష్ లు మాట్లాడుతూ.. విద్యార్థి యువజనలు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన ఆందోళనతో పాటు దేశ వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్ తో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల విజయమని జన్ జి కి విప్లవ జేజేలు తెలియజేస్తున్నామని అన్నారు. గత నెల రోజులుగా పర్యావరణ వేత్త సోనం వాంగ్ చుక్ చేపట్టిన న్యాయమైన దీక్ష,ఆందోళన పోరాట కార్యక్రమం, కాక్రోచ్ జనతా పార్టీ నేత అభిజిత్ దీప్కే ఆయన బృందం మరియు వామ పక్ష విద్యార్థి యువజన సంఘాలు రాజిలేని ఉద్యమం పెద్ద దిక్సూచి గా నిలుస్తుందని అన్నారు. విద్యా శాఖ మంత్రి రాజినామా తోనే సమస్య పరిష్కారం కాదు అని, నీట్ పేపర్ లీకేజీ తో మరణించిన 21 మంది విద్యార్థి కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి అని, పోరాటం లో పెట్టిన అన్ని కేసులు ఎత్తివేయాలని, ప్రజా ఉద్యమాలపై నల్ల చట్టాలను ఉపయోగించకుండా నల్ల చట్టాలను ఎత్తి వేయాలని, ఈ రాజీలేని ఉద్యమంలో పోరాటం లో మిలిటెంట్ గా పోరాడిన యువతపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, దేశ విద్యారంగ దశ దిశకు దిత్యూబ్ గా నిలిచే ఈ పోరాటానికి అలాగే పోరాటాన్ని బలపరిచిన ప్రజలకు ప్రజాతంత్ర వాదులకు మరియు సమరశీల పాత్ర నిర్వహించిన ప్రతి ఒక్కరికీ వామపక్ష విద్యార్థి సంఘాల కమిటీ లు ధన్యవాదాలు తెలియచేస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మధు, అనిల్, సద్దాం హుస్సేన్, తాజ్ ఉద్దీన్ జలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి చుక్కను కాపాడుకుందాం: పొన్నం

**- వర్షపు నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం**
**- రెయిన్ వాటర్ హార్వెస్టింగ్‌ను ఉద్యమంగా మార్చాలని పిలుపు**
**- భూగర్భ జలాల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం**



**హైదరాబాద్, జూలై 25 (మన విశ్వం ):** హైదరాబాద్‌లో భూగర్భ జలాలను పరిరక్షించడం, వర్షపు నీటిని సమర్థంగా వినియోగించుకోవడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని రాష్ట్ర రవాణా, హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం సైఫాబాద్ సైన్స్ కళాశాలలో జలమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్షపు నీటి సంరక్షణ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఇంజెక్షన్ పాయింట్లు, హార్వెస్టింగ్ పిట్స్, హార్వెస్టింగ్ బోర్‌వెల్స్‌ను ప్రారంభించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటి, "ప్రతి నీటి చుక్కను సంరక్షించుకుందాం--పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే నినాదంతో విద్యార్థులు, అధ్యాపకులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యాబోధనతో పాటు వర్షపు నీటి సంరక్షణలో సైఫాబాద్ సైన్స్ కళాశాల ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి అభినందించారు.నగరంలో రాతి నిర్మాణాలు, సిమెంట్ రోడ్ల విస్తరణ కారణంగా వర్షపు నీరు సహజంగా భూమిలోకి ఇంకే పరిస్థితి తగ్గిపోయిందని మంత్రి తెలిపారు. అందువల్ల ప్రతి ఇల్లు, ప్రతి విద్యాసంస్థ, ప్రతి కార్యాలయంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. డ్రైనేజీల ద్వారా వర్షపు నీరు వృథా కాకుండా భూగర్భ జలాల్లోకి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిజాం కాలం నుంచే హైదరాబాద్‌లో నీటి సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేసిన మంత్రి, ఆధునిక సాంకేతికతతో ఆ సంప్రదాయాన్ని కొనసాగించాలని అన్నారు. 2016 నుంచి భవన నిర్మాణ అనుమతుల్లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్‌ను తప్పనిసరి చేసిన విషయాన్ని ప్రస్తావించారు. నగరంలో నీటి ట్యాంకర్ల వినియోగం గణనీయంగా పెరగడం భవిష్యత్తులో నీటి అవసరాలు మరింత పెరగనున్న సంకేతమని పేర్కొన్నారు.హైదరాబాద్‌లో వేల సంఖ్యలో ఎండిపోయిన బోర్‌వెల్స్‌కు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఇంజెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేస్తే వాటిని తిరిగి వినియోగంలోకి తీసుకురావచ్చని మంత్రి తెలిపారు. కృష్ణా, గోదావరి, నాగార్జునసాగర్, సింగూరు, మంజీరా, ఎల్లంపల్లి ప్రాజెక్టుల ద్వారా నగరానికి తాగునీరు అందుతున్నప్పటికీ, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా వర్షపు నీటి సంరక్షణే శాశ్వత పరిష్కారమని అన్నారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్‌ను రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. త్వరలో మంత్రుల నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాలు, శాసనసభతో పాటు అన్ని ప్రభుత్వ భవనాల్లో హార్వెస్టింగ్ పిట్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి కుటుంబం నీటి సంరక్షణను తమ బాధ్యతగా స్వీకరించి భావితరాలకు నీటి భద్రత కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు.

# మల్కాజిగిరిలో వీక్లీ పరేడ్

**- క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి**
**- ఫిట్‌నెస్‌కు అధిక ప్రాధాన్యం**
**- సమర్థ పోలీసింగ్ లక్ష్యంగా చర్యలు**



**మల్కాజిగిరి, జూలై 25 (మన విశ్వం ):** పోలీసు శాఖలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, మానసిక సన్నద్ధతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్‌లో వారాంత పరేడ్ నిర్వహించారు. విధి నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ఈ పరేడ్‌ను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ పరేడ్‌లో కమిషనరేట్‌కు చెందిన అధికారులు, పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. డ్రిల్, టర్నౌట్, సమన్వయం, శారీరక దారుఢ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ క్రమశిక్షణతో పరేడ్ నిర్వహించారు. విధుల్లో మరింత సమర్థత కనబరిచేందుకు అవసరమైన అంశాలపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు.పోలీసు సిబ్బంది శారీరకంగా, మానసికంగా ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉండేలా ఇటువంటి పరేడ్‌లు కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో మెరుగైన పనితీరు కనబరిచేందుకు ఫిట్‌నెస్‌తో పాటు వృత్తిపరమైన నైపుణ్యాలు కూడా అవసరమని సూచించారు. వారాంత పరేడ్‌ల ద్వారా సిబ్బందిలో క్రమశిక్షణ, సమయపాలన, బృంద సమన్వయం మరింత మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని వెల్లడించారు.ప్రజలకు నాణ్యమైన, వృత్తిపరమైన పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా కమిషనరేట్‌లో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు నిరంతరం కొనసాగనున్నాయని అధికారులు తెలిపారు. పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచే దిశగా ప్రతి సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడంలో క్రమశిక్షణ, సేవాభావం, శారీరక సన్నద్ధత కీలకమని అధికారులు పేర్కొన్నారు. ఆధునిక పోలీసింగ్ అవసరాలకు అనుగుణంగా సిబ్బందిని తీర్చిదిద్దేందుకు ఇటు వంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని వెల్లడించారు.

## అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి

**- తెల్లాపూర్‌లో ఎస్ఐఆర్ అవగాహన ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన బాధ్యత**
**- నియోజకవర్గవ్యాప్తంగా అవగాహన సదస్సులు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారం**
**- ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేది ప్రతి ఓటేనని ఎమ్మెల్యే పిలుపు**



**తెల్లాపూర్, జూలై 25 (మన విశ్వం ):** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే బలమైన పునాది అని, అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు తప్పనిసరిగా ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఏలియన్స్ స్పేస్ స్టేషన్ అపార్ట్‌మెంట్ సమీపంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సోమిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన ర్యాలీతో పాటు ప్రచార రథాన్ని గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉండేలా చూసుకోవడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని అన్నారు. ప్రజల్లో ఎలాంటి అపోహలు లేకుండా ప్రతి ఒక్కరికీ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గవ్యాప్తంగా అవగాహన సదస్సులు, ర్యాలీలు, ప్రచార రథాలు, ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే శక్తి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల భవిష్యత్తు, సంక్షేమానికి ప్రతి ఓటు ఎంతో విలువైనదని చెప్పారు. అందువల్ల ప్రతి అర్హుడైన ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామి కావాలని కోరారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రచార రథాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి ర్యాలీలో పాల్గొని ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృతంగా అవగాహన కల్పించారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జీవితం సమాజసేవకే అంకితం



**- అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**
**- ఘనంగా ఎమ్మెల్యే రాందాస్ జన్మదిన వేడుకలు**

**భద్రాద్రి కొత్తగూడెం :** ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జీవితం సమాజ సేవకే అంకితం అని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. కొత్తగూడెం ముద్దుబిడ్డ, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదినం సందర్భంగా శనివారం ఆయనను ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలోని బృందం గజమాలతోనూ రాజతలపాగాతోను శాలువాలతోనూ ఘనంగా సత్కరించి అభినందించారు. కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మద్దెల శివకుమార్ మాట్లాడుతూ మాలోత్ రాందాస్ నాయక్ ప్రజల మనిషి అని ఆయన అందరితో కలిసిమెలిసి ఉంటూ సేవే లక్ష్యంగా పనిచేస్తున్నాడని కొనియాడారు. సామాజిక సేవ నమ్మకత్వం ప్రజల అభిమానుడిగా అంచలంచలుగా ఎదిగిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భవిష్యత్తులో మరిన్ని పదవులను అలంకరించాలని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో సన్మాన గ్రహీత ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కార్యక్రమ రూపశిల్పి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ కృష్ణ, రాష్ట్ర మైనార్టీ నాయకులు సల్మాన్ ఖాన్ తోత, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్, కార్యదర్శి రాజేశ్వరరావు, సాయికుమార్ పాల్గొన్నారు.

# ‘ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పష్టత ఇవ్వాల్సిందే’




**ఢిల్లీ,** నీట్ పేపర్ లీక్‌కు భాద్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌పై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వెనక్కి తగ్గట్లేదు. ధర్మేంద్ర రాజీనామా విషయంలో చర్చించేది ఏమీ లేదని సీజేపీ స్పష్టం చేసింది. ఒకవేళ ధర్మేంద్ర రాజీనామా విషయంలో ప్రభుత్వం కుదరదంటే తదుపరి చర్చలకు తావులేదని పేర్కొంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేసింది. లేదంటే తాము కఠిన వైఖరిని అవలంబించాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ మేరకు సీజేపీ అధికార ప్రతినిధి అశుతోశ్ రంకా మీడియాతో వ్యాఖ్యానించారు.‘‘కేంద్రంతో రెండో రోజు సమావేశం శనివారం మధ్యాహ్నం 3.30- 4 గంటల మధ్య జరగనుంది. అయితే దానికి వేదిక ఇంకా ఖరారు కాలేదు. చర్చలు చాలా స్పష్టంగా ఉన్నాయి. సూత్రప్రాయంగా అంగీకారం కుదిరిన రెండు డిమాండ్లపై మాకు కేంద్రం నుంచి లిఖితపూర్వక హామీ కావాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో మాకు స్పష్టత ఇవ్వాలి. ప్రధాన్ రాజీనామాను కోరుతారా? లేదా? అనే విషయాన్ని కేంద్రం మాకు తెలియజేయాలి. అలా చేయకపోతే మేము కఠిన వైఖరిని అవలంబించాల్సి ఉంటుంది. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లతో శుక్రవారం జరిపిన సమావేశం ఫలప్రదంగా సాగింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసిన తర్వాత సీజేపీ తన తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తుంది. “

--అశుతోశ్ రంకా, సీజేపీ అధికార ప్రతినిధి’మా ప్రధాన డిమాండ్ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే’నీట్ పేపర్ లీక్ వల్ల మరణించిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, నిరసనకారులపై పెట్టిన కేసులకు సంబంధించి నిన్న (శుక్రవారం) జరిగిన సమావేశంలో కేంద్రం నుంచి సానుకూల స్పందన వచ్చిందని అశుతోశ్ రంకా వెల్లడించారు. ఈ అంశాలపై ఒక ప్రాథమిక అంగీకారం కుదిరిందన్నారు. “ఆ హామీలపై కేంద్రం నుంచి లిఖితపూర్వక హామీ ఈ రోజు (శనివారం) వస్తుందని భావిస్తున్నాం. అయితే మా ప్రధాన డిమాండ్ అయిన ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో ఎటువంటి కచ్చితమైన నిర్ణయాన్ని కేంద్రం తీసుకోలేదు. ప్రధాన్ పదవి నుంచి తప్పుకోరని సంబంధిత వర్గాలు చెబుతున్నట్లు ప్రధాన మీడియా కథనాలు సూచిస్తున్నాయి. ఆయన రాజీనామా చేయకపోతే ప్రభుత్వం ఆ విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. అలా అయితే కేంద్రంతో చర్చలను కొనసాగించడంలో అర్థం లేదు. మేము మా తదుపరి కార్యాచరణకు ప్రణాళికలు వేసుకుంటాం. పేపర్ లీక్‌లు, ఆ తర్వాత జరిగిన విద్యార్థుల ఆత్మహత్యలకు ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత వహించాల్సిందే.” అని అశుతోశ్ రంకా స్పష్టం చేశారుఅంతకంటే సిగ్గుచేటు విషయం మరొకటి లేదు : అశుతోశ్ రంకానిరాహార దీక్ష విరమించిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పలువురు విమర్శించడంపైనా అశుతోశ్ రంకా స్పందించారు. అంతకంటే సిగ్గుచేటైన విషయం మరొకటి ఉండదన్నారు. 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను ఫణంగా పెట్టిన వ్యక్తి సోనమ్ వాంగ్‌చుక్ అని కొనియాడారు. దేశ భవిష్యత్తు కోసం ఆయన ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. అలాగే వాంగ్‌చుక్ ప్రభుత్వంతో వ్యక్తిగత ఒప్పందం కుదుర్చుకున్నారని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ చేసిన వ్యాఖ్యలపైనా రంకా ఘాటుగా స్పందించారు. ఈ విషయంలో కాంగ్రెస్ ఏమనుకుంటోందో తమకు తెలియదని చెప్పారు. నిరసనల్లో పాల్గొన్నవారిపై చట్టపరమైన కేసులు ఉండకూడదని, నీట్ పరీక్ష పేపర్ లీక్ వల్ల మరణించినవారి కుటుంబాలకు పరిహారం అందాలని సోనమ్ ప్రభుత్వంతో చర్చలు జరిపారని గుర్తు చేశారు. అలాంటి సోనమ్‌ను ప్రశ్నించడం తగదని అన్నారు. పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తన అనారోగ్య పరిస్థితి నిరసనలను ఆపలేదని చెప్పారు. ఉద్యమం పట్ల తనకున్న నిబద్ధతను పునరుద్ఘాటించారు. శాంతియుతంగా నిరసనలు చేపట్టి ఈ ఉద్యమాన్ని విజయవంతం చేసినవారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తతరం ప్రశ్నిస్తోంది.. సమాధానం ఇవ్వాల్సిందే

**న్యూఢిల్లీ, జులై 25:** నీట్ పేపర్ లీక్ నిరసనల మధ్య ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరం ప్రతి విషయాన్ని ప్రశ్నిస్తోందని, యువతకు సమాధానం ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. కొత్తతరంతో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడిపి వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ఢిల్లీలో జరిగిన ‘విశ్వ మాంగల్య సభ’ జాతీయ ప్రబోధన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులను, యువత ఆలోచనా విధానాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. నేటి కాలంలో ప్రతీది మొబైల్‌లోనే నిక్షిప్తమై ఉందన్నారు. నేటి కుటుంబాల్లోనూ పరస్పర సంభాషణలు తగ్గిపోతున్నాయిని మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలతో మరింత ఆప్యాయంగా మెలగాలని, వారి కోసం సమయం కేటాయించి మాట్లాడాలని ఆయన హితవుపలికారు. ప్రస్తుతం కొత్తతరం ప్రతి అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతోందని, వారికి కేవలం ఆదేశాలు ఇవ్వడం కాకుండా తగిన కారణాలను




వివరించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందని అభిప్రాయపడ్డారు. విదేశీ దండయాత్రలు, బ్రిటీష్ పాలన వల్ల భారత ప్రజల ఆలోచనా ధోరణి పూర్తిగా మారిపోయిందని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ అన్నారు. బ్రిటీష్ పాలన వల్ల మన సాంప్రదాయాలు తప్పని, విదేశీ పద్ధతులే సరైనవనే భావన భారతీయుల్లో పెరిగిందని వ్యాఖ్యానించారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. టెక్నాలజీని మానవాళి శ్రేయస్సు కోసం వాడుకోవాలని సూచించారు. అపరిమితమైన కోరికలు, భౌతికవాదం సమాజంలో పోటీని, సంఘర్షణలను పెంచుతాయని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హెచ్చరించారు.


# ప్రజాస్వామ్యం గెలిచింది.



**న్యూఢిల్లీ:** విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వా మ్యం, విద్యార్థులు సాధించిన విజ యంగా పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కొన్ని వారాలుగా కొనసాగిన నిరసనల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా విద్యార్థులు ఒత్తిడి తెచ్చారని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సామూహిక సంకల్పానికి లభించిన విజయమని ఆయన అభివర్ణించారు.కాగా, నిరంతర శాంతియుత నిరసనలు మార్పును తీసుకురాగలవని చెప్పడానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఒక నిదర్శనమని అభిజీత్ దిప్కే తెలిపారు. ‘ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. మీరు భయపడకపోతే, ఈ ప్రభుత్వానికి తలొగ్గకపోతే, మనం ఎవరితోనైనా రాజీనామా చేయించగలమని చెప్పడానికి ఇది నిదర్శనం’ అని అన్నారు.అలాగే నీట్ పేపర్ లీక్ వివాదం తర్వాత ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల పేర్లను దీప్కే గుర్తు చేసుకున్నారు. వారి స్మృతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించాలని నిరసనకారులను కోరారు. అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నిరసన ప్రాంగణంలో విద్యార్థుల సంబరాలు హోరెత్తాయి.

# 26 రోజుల దీక్ష, 11 కిలోల బరువు తగ్గా- ఇంకా నా నిజాయితీని నిరూపించుకోవాలా?

**ఢిల్లీ:**నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టిన ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, తన దీక్ష విరమణపై వస్తున్న విమర్శలకు ఘాటుగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వంతో తెరవెనుక ఒప్పందం చేసుకున్నానంటూ కొందరు చేస్తున్న వ్యాఖ్యలు తనను తీవ్రంగా కలిచివేశాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రాణాలను పణంగా పెట్టి దీక్ష చేస్తే, ఇప్పుడు తన నిజాయితీని నిరూపించుకోవాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన వీడియో సందేశంలో వాంగ్‌చుక్ భావోద్వేగంగా మాట్లాడారు. “26 రోజుల పాటు ఆహారం తీసుకోకుండా దిల్లీలోని మండుటెండల్లో దీక్ష చేశాను. ఈ క్రమంలో నేను 11 కిలోల బరువు కోల్పోయాను. కండరాల శక్తి తగ్గిపోయింది. శరీర అవయవాలు, మెదడు కూడా కోలుకోలేని స్థాయిలో దెబ్బతినే పరిస్థితి వచ్చింది. అయినప్పటికీ నేను ఎవరితో దీక్ష విరమించాను? ఎందుకు వారి చేతుల



మీదుగానే విరమించాను? నేను ఏదైనా డీల్ చేసుకున్నానా? అనే విషయాలపై ఎవరికైనా సమాధానం చెప్పాలా?” అని ప్రశ్నించారు.‘దేశం సిగ్గుపడాలి’“ఒకవేళ నేను నిజంగానే బేరసారాలు చేయాలనుకుని ఉంటే 26 రోజుల పాటు ఆకలితో ఎందుకు ఉండాలి? ఏసీ గదిలో కూర్చుని మాట్లాడుకునే అవకాశం నాకు లేదా? దిల్లీ రోడ్లపై కూర్చుని ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ఎందుకు నిరాహార దీక్ష చేయాలి?” అంటూ విమర్శకులపై మండిపడ్డారు. ఇలాంటి ఆరోపణలు చేసే వారి మనస్తత్వాన్ని చూసి దేశం సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. అయితే, తనపై విమ ర్శలు చేస్తున్న వారిని తాను వ్యక్తిగతంగా తప్పుపట్టడం లేదని వాంగ్‌చుక్ చెప్పారు. చాలా మందికి తాను ఎదుర్కొన్న పరిస్థితులు, తన కుటుంబం గత కొన్ని రోజులుగా ఎదుర్కొన్న ఒత్తిళ్లు తెలియవని పేర్కొన్నారు. అందుకే ఎవరినైనా నమ్మే ముందు వారు రాజకీయ విద్వేషంతో మాట్లాడుతున్నారా? లేక తటస్థంగా స్పందిస్తున్నారా? అనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని సూచించారు.కాగా, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు మద్దతుగా సోనమ్ వాంగ్‌చుక్ జూన్? నెల చివర్లో నిరాహార దీక్ష ప్రారంభించారు. దేశంలోని పోటీ పరీక్షల నిర్వహణ వ్యవస్థలో సమూల మార్పులు త్నెసుకురావాలని, పేపర్ లీకేజీలను పూర్తిగా అరికట్టేలా చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేందర్ సింగ్ వాంగ్‌చుక్‌ను మెదాంతా ఆసుపత్రిలో కలిసి చర్చించారు. కేంద్రం నుంచి లిఖితపూర్వక హామీ ఇచ్చిన తర్వాతే ఆయన దీక్షను విరమించారు. మొదట మౌఖిక హామీలు వచ్చినప్పటికీ వాటితో సరిపెట్టకుండా అధికారిక పత్రం ఇవ్వాలని వాంగ్‌చుక్ పట్టుబట్టినట్లు తెలుస్తోంది. దీంతో దీక్ష విరమణ మరో రెండు రోజులు ఆలస్యమైనట్లు ఆయన వెల్లడించారు.మరోవైపు, నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు కేంద్రంతో చర్చలు కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉంటే, సీజేపీ ఆందోళనల నేపథ్యంలో దిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. జంతర్‌మంతర్ పరిసర ప్రాంతాల్లో నిరసనలు కొనసాగే అవకాశం ఉండటంతో సెంట్రల్ దిల్లీలోని 17 మెట్రో స్టేషన్లను శనివారం తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్సీ) ప్రకటించింది. భద్రతా కారణాలతో వరుసగా నాలుగో రోజు మెట్రో స్టేషన్లను మూసివేయడం గమనార్హం.

# సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు టైఫాయిడ్

**ఢిల్లీ:** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అనారోగ్యానికి గురయ్యారు. నీట్ పేపర్ లీక్‌పై నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన ఆయనకు టైఫాయిడ్ వచ్చింది. తనకు టైఫాయిడ్ వచ్చిన విషయాన్ని సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా అభిజీత్ దీప్కే వెల్లడించారు. తనకు టైఫాయిడ్ వచ్చిందని, చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల వైద్య పరీక్షలు చేయించగా వ్యాధి నిర్ధారణ అయినట్లు చెప్పారు.ప్రస్తుతం రోజుకు రెండుసార్లు ఇంట్రావీనస్ (×ఎ) చికిత్స తీసుకుంటున్నట్లు దీప్కే పేర్కొన్నారు. తాను అనారోగ్యానికి గురైనా విద్యా వ్యవస్థలో




జవాబుదారీతనం కోరుతూ చేపట్టిన నిరసన దీక్ష మాత్రం కొనసాగుతుందని చెప్పారు. అలాగే, నీట్ పేపర్ లీక్ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి ఒదేనని అభిజీత్ తన వీడియో సందేశంలో తేల్చి చెప్పారు. మరోవైపు, దీప్కేతో పాటు పలువురు సీజేపీ మద్దతుదారులు, కార్యకర్తలు కూడా అనారోగ్యానికి గురైనట్లు తెలుస్తోంది. వీడియోలో ఏముందంటే..?’అందరికీ నమస్కారం. కొన్ని రోజులుగా నా ఆరోగ్యం బాగోలేదని మీ అందరికీ తెలుసు. అందుకే రక్త పరీక్షలు చేయించాను. రిపోర్టుల్లో టైఫాయిడ్ అని నిర్ధారణ అయింది. చికిత్స కొనసాగుతోంది. నాకు ప్రతి ఉదయం, సాయంత్రం ఐవీ డ్రిప్స్ పెడుతున్నారు. దేశవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బొద్దింకలందరికీ నేను నిజంగా ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నా. మీ వల్లే ఈ ఉద్యమం ఇంత విజయవంతమైంది. మీ అందరికీ చాలా చాలా ధన్యవాదాలు. ఈ ఉద్యమాన్ని ఇంత పెద్ద విజయంగా మార్చినందుకు మీ అందరికీ అభినందనలు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ చేపట్టిన ఉద్యమం కొనసాగుతుంది’ అని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు.

# భారతీయులు ఉన్న నౌకపై ఇరాన్ జలాల్లో దాడి.. 28 మంది సురక్షితం

28 మంది భారతీయులు పనిచేస్తున్న నౌకపై ఇరాన్ జలాల్లో దాడి జరిగింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ కలగలేదని, భారతీయులు సహా నౌకలోని సిబ్బంది అంతా సురక్షితంగా ఉన్నారని ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. మొజాంబిక్ దేశానికి చెందిన ఐఎంవో నెం.8818219 అనే దిశ పేరుగల నౌకపై దాడి జరిగిందని రాయబార కార్యాలయం తెలిపింది.ఈ ఘటనపై సంబంధిత అధికారులను సంప్రదిస్తున్నామని తెలిపింది. దాడి జరిగిన నౌకలో 28 మంది భారతీయ సిబ్బంది ఉన్నారని, వారంతా సురక్షితంగా ఉన్నారని వివరించింది. అధికారులను సంప్రదిస్తూ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని రాయబార కార్యాలయం తెలిపింది. అయితే, ఈ దాడికి కారకులు ఎవరు, ఎలా దాడి జరిగింది అనే వివరాల్ని మాత్రం అధికారులు వెల్లడించలేదు. నౌకకు ఏమైనా నష్టం వాటిల్లిందా అనే విషయంలో కూడా స్పష్టత లేదు. రోజే కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ తరహా దాడుల్ని ఖండించారు. వాణిజ్య నౌకలు, పౌర నౌకలపై జరుగుతున్న దాడులను ఆయన ఖండించారు.

# మహారాష్ట్ర టెట్ పేపర్ లీక్ సూత్రధారి.. బీహార్‌లో అరెస్ట్



**ముంబై:** మహారాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీఈటీ) ప్రశ్నాపత్రం లీక్ కేసులో ప్రధాన సూత్రధారి కొన్ని నెలలుగా పరారీలో ఉన్నాడు. చాలా కాలం పోలీసుల కళ్లగప్పి తప్పించుకుంటున్నాడు. అతడు బీహార్‌లో ఉన్నట్లు తెలుసుకున్న మహారాష్ట్ర పోలీసులు అక్కడకు వెళ్లి అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర టెట్ పేపర్ లీక్ ప్రధాన సూత్రధారి బిజేంద్ర గుప్తా, ఈ కేసులో నిందితుడైన అతడి అనుచరుడ్ని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ట్రాన్సిట్ రిమాండ్‌పై మహారాష్ట్రకు తీసుకువచ్చి టెట్ పేపర్ లీక్ నెట్‌వర్క్, ఇలాంటి కేసుల్లో అతడి ప్రమేయాన్ని ప్రశ్నించనున్నారు. దేశవ్యాప్తంగా ఇతర పరీక్షా పత్రాల లీక్ సిండికేట్‌లతో బిజేంద్ర గుప్తాకు ఉన్న సంబంధాలను కూడా పోలీస్ అధికారులు పరిశీలిస్తున్నారు.కాగా, మహారాష్ట టెట్ పేపర్ లీక్ కేసులో బిజేంద్ర గుప్తా భార్యతో సహా 12 మంది నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. కొన్ని నెలలుగా పరారీలో ఉన్న బిజేంద్ర గుప్తా, అతడి అనుచరుడి అరెస్ట్‌తో ఈ సంఖ్య 14కు చేరింది. దేశవ్యాప్తంగా అనేక పరీక్షల ప్రశ్నపత్రాల లీక్ కేసులతో బిజేంద్ర గుప్తాకు సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. దీనిపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# విద్యార్థులకు మోదీ క్షమాపణలు చెప్పాలి- మూడు డిమాండ్ల విషయంలో రాజీ లేదు

**ఢిల్లీ:**నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై కొనసాగుతున్న ఆందోళనల మధ్య కేంద్ర ప్రభుత్వంపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని భారతదేశ గతంగా, నిరసన తెలుపుతున్న విద్యార్థులను దేశ భవిష్యత్?గా అభివర్ణించారు. దేశ భవిష్యత్తుతో ఎవరూ పోరాడలేరని అన్నారు. అలాగే వారి మూడు ప్రధాన డిమాండ్లు రాజీలేనివి అని స్పష్టం చేశారు. శనివారం దిల్లీలోని తన నివాసంలో ఆందోళన చేస్తున్న విద్యార్థుల ప్రతినిధులతో రాహుల్ గాంధీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గాయపడిన ఓ విద్యార్థినితో పాటు పలువురు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, విద్యార్థుల ప్రధాన డిమాండ్లకు తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ యంత్రాంగం మొత్తం విద్యార్థులను లక్ష్యంగా చేసుకుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే విద్యార్థులు ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదని, తమ హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. “మొత్తం ప్రభుత్వ వ్యవస్థ మీపై దాడి చేస్తోంది. కానీ



ఎంతటి ప్రభుత్వ బలం వచ్చినా మీ సంకల్పాన్ని దెబ్బతీయలేరు. మిమ్మల్ని బెదిరించవచ్చు, అడ్డుకునే ప్రయత్నం చేయవచ్చు. ఇంటర్నెట్‌ను నిలిపివేయవచ్చు. బెదిరింపులకు పాల్పడవచ్చు లేదా ఇతర ఆంక్షలు విధించవచ్చు. అయినా వెనక్కి తగ్గాల్సిన అవసరం లేదు. మీరు దేశ భవిష్యత్. భవిష్యత్తుతో ఎవరూ పోరాడలేరు. నరేంద్ర మోదీ గతం. ఆ గతం ఎప్పుడూ భవిష్యత్తును జయించలేదు” అని వ్యాఖ్యానించారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలన్న విద్యార్థుల డిమాండ్‌పై ఎలాంటి రాజీ ఉండదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. . అవినీతి, అసమర్థ త, బాధ్యతారా హిత్యానికి ఆయ న ప్రతీకగా మారారని ఆరోపించారు. ఆయనను మరో శాఖకు మార్చే ఆలో చన కేంద్ర మంత్రివర్గంలో జరుగు తోం దనే ప్రచారం వినిపిస్తోం దని, అలాంటి చర్య వల్ల ఎలాంటి ప్రయో జనం ఉండదని అన్నారు. విద్యార్థుల డిమాండ్ స్పష్టంగా మంత్రి పదవి నుంచి తొలగించడమేనని, అది చర్చించదగిన అంశం కాదని పేర్కొన్నారు. అవినీతి, అసమర్థత, బాధ్యతారాహిత్యం కారణంగానే ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారని చెప్పారు.విద్యార్థుల నిరసనల సందర్భంగా గాయపడిన యువతను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక యువకుడి కంటికి పెల్లెట్ తగిలి చూపు కోల్పోయే ప్రమాదం ఉందని, పలువురు విద్యార్థులు లాఠీచార్జీల్లో గాయపడ్డారని ఆరోపించారు. అలాగే తనతో సమావేశమైన ఓ విద్యార్థిని కాలు లిగమెంట్ గాయంతో బాధపడుతోందని చెప్పారు. విద్యార్థులపై జరిగినట్లు ఆరోపణలు వస్తున్న బలప్రయోగానికి కారణమైన వారిపై విచారణ జరిపి, బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నీట్ వివాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. విద్యార్థులపై జరిగిన పరిణామాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ మొత్తం వ్యవస్థకు నాయకత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు, దేశ భవిష్యత్తుకు క్షమాపణ చెప్పాలని కోరారు. విద్యార్థులపై జరిగిన చర్యలు దేశ యువత మనోభావాలను దెబ్బతీశాయని పేర్కొంటూ, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షల నిర్వహణలో సంస్కరణలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వంటి డిమాండ్లతో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో దేశ రాజధానిలో నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ విమర్శలు కూడా మరింత తీవ్రంగా మారుతున్నాయి.

# టీమిండియా వరుస ఓటములపై బీసీసీఐ సమీక్ష..



టీమిండియా వరుస ఓటములపై సమీక్ష నిర్వహించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సిద్ధమైనట్లు తెలుస్తోంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లతో అత్యవసర సమావేశం నిర్వహించి వరుస పరాజయాలకు వివరణ కోరాలనే యోచనలో బీసీసీఐ ఉన్నట్లు సమాచారం. భారత జట్టు పేలవ ప్రదర్శనపై బీసీసీఐ అధికారులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది.జింబాబ్వేతో జరుగుతున్న టీ20 సిరీస్ ముగిసిన వెంటనే ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఈ ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో భారత్ 6 టీ20లు, రెండు వన్డేల్లో ఓటమిపాలైంది. ఈ ఓటముల వెనుక గల కారణాలను బీసీసీఐ ఆరా తీయనుంది.ఈ సమావేశానికి టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, తాత్కలిక కోచ్ వీవీఎస్ లక్ష్మణ్, సెలెక్టర్లు, బీసీసీఐ అధికారులు హాజరు కానున్నారు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకొని.. విదేశాల్లో భారత జట్టు ప్రదర్శన మెరుగయ్యేందుకు చేపట్టాల్సిన మార్పులు, ఆటగాళ్ల ఎంపిక, వ్యూహాలపై వివరంగా చర్చించనున్నారు. ఈ సమావేశంలో తక్షణ నిర్ణయాలేవి తీసుకోనప్పటికీ గంభీర్, శ్రేయ్యర్ ఇద్దరికీ ఒక వార్నింగ్ ఇచ్చే అవకాశం ఉంది. గంభీర్‌కు 2027 వరకు ఒప్పందం ఉన్నందున అతని పదవికి వచ్చే ముప్పు ఏం లేనప్పటికీ, వన్డే, టీ20 క్రికెట్‌లో జట్టు ఘోర ప్రదర్శన ఒత్తిడిని పెంచుతోంది. టెస్ట్‌ల్లో భారత ప్రదర్శన మరీ నాసిరకంగా తయారైంది. పరిస్థితులు ఇలానే కొనసాగితే 2027 వన్డే ప్రపంచకప్‌లో కూడా భారత్ పేలవ ప్రదర్శన కనబర్చే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దాంతోనే గంభీర్‌తో అత్యవసర సమావేశానికి బీసీసీఐ సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొత్త టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వైఖరిపై కూడా ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది. కాకపోతే అతనికి మరికొన్ని సిరీస్‌ల వరకు అవకాశం ఇవ్వవచ్చు. 2026 ఆసియా గేమ్స్‌లో భారత్ గోల్డ్ మెడల్ సాధిస్తే అతనిపై ఉన్న ఒత్తిడి తగ్గనుంది.

# శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్

## ● రిషభ్ పంత్ రీఎంట్రీ అవకాశం!

జింబాబ్వే పర్యటన అనంతరం భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఆగస్ట్ 15 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. గతేడాది నవంబర్‌లో సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన రెండు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా 0-2తో క్లీన్ స్వీప్ అయ్యింది. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టెస్ట్‌ల్లో టీమిండియా పేలవ ప్రదర్శన కనబరుస్తోంది.ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో ఐదో స్థానంలో ఉన్న టీమిండియా ఫైనల్ చేరాలంటే తమ తదుపరి 9 టెస్ట్‌ల్లో ఏడు గెలవాలి. శ్రీలంకతో రెండు, న్యూజిలాండ్‌తో రెండు, ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై టీమిండియా ఐదు టెస్ట్‌లు ఆడాల్సి ఉంది.శ్రీలంకపై విజయం సాధిస్తేనే టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉండనున్నాయి. శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ఇంకా జట్టును ప్రకటించలేదు. ఐపీఎల్ 2026 సీజన్ అనంతరం అఫ్గానిస్థాన్‌తో టీమిండియా ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడింది. కానీ ఇది డబ్ల్యూటీసీలో భాగం కాదు. ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా శ్రీలంక పర్యటనతో రీఎంట్రీ ఇవ్వనున్నారు. దాంతో గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబేలు ఉద్వాసనకు గురవ్వనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ గాయాలతో ఇబ్బంది పడుతుండటం సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. సరైన టీమ్ కాంబినేషన్‌కు ఈ ఇద్దరూ కీలకం. ఒకవేళ నితీష్ రెడ్డి ఈ సిరీస్‌కు దూరమైతే టీమిండియా స్పెషలిస్ట్ బ్యాటర్‌ను తీసుకునే అవకాశం ఉంది. రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్‌లో ఒకరికి అవకాశం దక్కుతుంది. సుందర్ దూరమైతే హర్ష్ దూబేకు చోటు దక్కుతుంది. జడేజా, మానవ్ సుతార్‌తో పాటు హర్ష్ దూబే స్పిన్ బాధ్యతలు పంచుకుంటారు.



ఆఫ్ స్పిన్నర్ కావాలనుకుంటే 33 ఏళ్ల సరాన్ష్ జైన్‌కు అవకాశం దక్కుతుంది. ఇటీవల శ్రీలంక-ఏతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్-ఏ తరఫున సరాన్ష్ జైన్ ఆడాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన సరాన్ష్ జైన్‌కు ఇప్పటి వరకు టీమిండియా పిలుపు దక్కలేదు.నెంబర్ 3 బ్యాటర్‌గా సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకోనుండగా.. దేవదత్ పడిక్కల్ అతనికి బ్యాకప్‌గా అవకాశం అందుకోనున్నాడు. మహమ్మద్ సిరాజ్ రీఎంట్రీ ఇవ్వనుండగా.. ప్రసిధ్ కృష్ణను జట్టులో కొనసాగించనున్నారు. ఈ ఇద్దరూ బుమ్రాతో కలిసి పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్‌లు ఓపెనర్లుగా ఎంపికవ్వనుండగా.. రిషభ్ పంత్ తిరిగి రానున్నాడు. ధ్రువ్ జురెల్‌ను అతనికి బ్యాకప్ వికెట్ కీపర్‌గా ఎంపిక చేయనున్నారు. ఈ జట్టును అధికారికంగా భారత సెలెక్షన్ కమిటీ మరో 24 గంటల్లోపు ఎప్పుడైనా ప్రకటించే అవకాశం ఉంది.



# జింబాబ్వే గడ్డపై టీమిండియా జోరు

- ● భారత్ చేతిలో జింబాబ్వేను చిత్తు
- ● 90 పరుగుల తేడాతో ఘన విజయం
- ● 2-0తో టీ20 సిరీస్ భారత్ కైవసం
- ● ఇషాన్, తిలక్ విధ్వంసకర ఇన్నింగ్స్

జింబాబ్వేతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత్ 90 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. 3 మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. 220 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌటైంది. బ్రియాన్ బెన్నెట్ 32, మారుమని 24, ర్యాన్ బర్ల్ 20, బ్రాడ్ ఎవాన్స్ 19 రన్స్ చేశారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ 3, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్ చెరో 2 వికెట్లు తీశారు. రవి బిష్ణోయ్, శివమ్ దూబె, తిలక్ వర్మ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 220 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్(44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 81), తిలక్ వర్మ(29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 60 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. వైభవ్ సూర్యవంశీ(9 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20) మెరుపులు మెరిపించగా.. శ్రేయస్ అయ్యర్(20 బంతుల్లో 4 ఫోర్లతో 25) పర్వాలేదనిపించాడు.

జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ, రిచర్డ్ నగర్వ, బ్రాడ్ ఇవాన్స్, న్యూమాన్ న్యామురి, బ్రియాన్ బెన్నెట్ తలో వికెట్ తీసారు. అనంతరం జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకు కుప్పకూలింది. బ్రియాన్ బెన్నెట్(19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 32), ర్యాన్ బర్ల్(18 బంతుల్లో 2 ఫోర్లతో 20), మరుమని(19 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ(3/17) మూడు వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్(2/30), ప్రిన్స్ యాదవ్(2/10) రెండేసి వికెట్లు పడగొట్టారు. రవి బిష్ణోయ్, శివమ్ దూబే, తిలక్ వర్మ తలో వికెట్ తీసారు.

ముందుగా బౌలింగ్‌లో తేలిపోయిన జింబాబ్వే ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ చేతులెత్తేసింది. భారత అరంగేట్ర పేసర్ యశ్ ఠాకూర్, ప్రిన్స్ యాదవ్ నిప్పులు చెరగడంతో కనీస పోటీ ఇవ్వలేక పోయింది. చివరకు భారత పార్ట్ టైమ్ బౌలర్లు తిలక్ వర్మ, అభిషేక్ శర్మలను ఆడలేక వికెట్లు పారేసుకుంది. భారీ స్కోర్‌ను ఛేదించాలనే ఒత్తిడో ఏమో కానీ.. జింబాబ్వే బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నం చేయలేదు. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌కు ఇదే తొలి విజయం కావడం గమనార్హం. ఇరు జట్ల మధ్య ఆఖరి టీ20 ఆదివారం హరారే వేదికగా జరగనుంది.



# కోల్‌కతాకు బ్రెజిల్ ఫుట్‌బాల్ టీమ్..


ఇండియన్ ఫుట్‌బాల్ లవర్స్ కి బిగ్ సర్ ప్రైజ్ లభించబోతోంది. ఫైవ్-టైమ్ ఫిఫా వరల్డ్ కప్ ఛాంపియన్ బ్రెజిల్ ఫుట్‌బాల్ టీమ్ ఇండియాలో ఇంటర్నేషనల్ ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడేలా బ్రెజిలియన్ ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్ అడ్వాన్స్ టాక్స్ జరుపుతోంది. తాజా రిపోర్ట్ ప్రకారం, 2026 ఫిఫా వరల్డ్ కప్ టైమ్‌లో కోల్‌కతా ఫ్యాన్స్ ప్రదర్శించిన మైండ్ బ్లోయింగ్ లవ్ చూసి బ్రెజిల్ ఆఫీషియల్స్ షాక్ అయ్యారు. ఈ మ్యాజిక్ కు ఫిదా వాళ్లు అక్టోబర్ మంత్ బిగినింగ్ లో ఉండే ఫిఫా "సూపర్ ఇంటర్నేషనల్ విండో" లో కోల్‌కతా వేదికగా ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడించడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రెజెంట్ ఆపోనెంట్ టీమ్ ను ఫైనలైజ్ చేయాల్సి ఉంది. బ్రెజిల్ ఆల్రెడీ ఆస్ట్రేలియాలో సెప్టెంబర్ 25న టౌన్స్‌విల్లె, సెప్టెంబర్ 29న బ్రిస్బేన్ వేదికలుగా ఆస్ట్రేలియా టీమ్‌తో రెండు మ్యాచులు ఆడటానికి కన్ఫర్మ్ చేసుకుంది. ఈ ఆస్ట్రేలియా టూర్ తర్వాత థర్డ్ లెగ్ లో భాగంగా బ్రెజిల్ కోల్‌కతా కు రానుంది. బంగ్లాదేశ్, సింగపూర్, ఖతార్ లాంటి కంట్రీస్ కూడా బ్రెజిల్ మ్యాచ్ హోస్ట్ చేయడానికి ట్రై చేసినప్పటికీ, ఇండియన్ ఆర్గనైజర్లతో జరిపిన డిస్కషన్స్ పాజిటివ్ గా ముందుకు సాగాయి. న్యూ సూపర్ ఫిఫా విండో ఫార్మాట్ లో పొడిగించిన 16 రోజుల పీరియడ్ లో నేషనల్ టీమ్స్ ఫోర్ మ్యాచులు ఆడుకునే ఛాన్స్ ఉంది.



ఒకవేళ ఈ మ్యాచ్ కన్ఫర్మ్ అయితే కోల్‌కతా ఫుట్‌బాల్ హిస్టరీలో మరో గోల్డెన్ పేజీ యాడ్ అవ్వనుంది. 1977 సెప్టెంబర్ లో బ్రెజిల్ ఫుట్‌బాల్ లెజెండ్ పీలే, న్యూయార్క్ కాస్మోస్ టీమ్ తరఫున వచ్చి ఈడెన్ గార్డెన్స్ లో మోహన్ బగాన్ తో మ్యాచ్ ఆడి సంచలనం సృష్టించాడు. ఆ చారిత్రాత్మక మూమెంట్ తర్వాత మళ్లీ బ్రెజిల్ నేషనల్ టీమ్ ఇండియన్ సాయిల్ పై అడుగుపెట్టడం బిగ్గెస్ట్ ఈవెంట్ గా మారనుంది. ఇండియా ఫుట్‌బాల్ క్యాపిటల్ గా పాపులర్ అయిన కోల్‌కతాలో వరల్డ్ కప్ టైమ్ లో విపరీతమైన బ్రెజిల్ క్రేజ్ కనిపించింది. నార్త్ కోల్‌కతా వీధుల్లో నేమార్, వినిసియస్ జూనియర్ పెద్ద కటౌట్లు, వాల్ పెయింటింగ్స్ తో సిటీ అంతా బ్రెజిల్ యెల్లో, గ్రీన్ కలర్లలో మారిపోయింది. ఈ లవ్ కి ఫిదా అయ్యే బ్రెజిల్ టీమ్ కోల్‌కతా రావడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తోంది.

# కామన్వెల్త్ గేమ్స్‌పై సైనా నెహ్వాల్ అసంతృప్తి

కామన్వెల్త్ గేమ్స్ నుంచి బ్యాడ్మింటన్ క్రీడను తొలగించడంపై భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, లండన్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత సైనా నెహ్వాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో పి.వి. సింధు మళ్లీ పాత ఫామ్‌ను అందుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూనే, భారత బ్యాడ్మింటన్ భవిష్యత్తు కోసం మరింత మంది యువ ఆటగాళ్లు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. 'న్యూస్18 రైజింగ్ భారత్ ఇండియా సమ్మిట్ (సౌత్ ఎడిషన్)' వేదికగా సైనా నెహ్వాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కామన్వెల్త్ క్రీడల నుంచి ప్రధాన ఆటలను తీసివేయడంపై సైనా మాట్లాడుతూ: "బ్యాడ్మింటన్, హాకీ, షూటింగ్ వంటి క్రీడల్లో కామన్వెల్త్ గేమ్స్‌లో మనం ఎన్నో స్వర్ణ పతకాలు సాధించాం. ఈసారి ఆ క్రీడలు అక్కడ లేకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది. 2006 నుండి 2022 వరకు జరిగిన ప్రతి కామన్వెల్త్ క్రీడల్లోనూ మేము పాల్గొన్నాం. ప్రస్తుతం ఆయా ఆటల ప్లేయర్లు ఎలా భావిస్తున్నారో ఊహించుకుంటే బాధగా ఉంది. 2030లో భారత్ మళ్లీ కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వబోతోంది. అప్పుడు ఈ ఈవెంట్లు మళ్లీ వస్తాయని నమ్ముతున్నాను. కానీ, అంతటి పెద్ద క్రీడలను ఇప్పుడు ఎలా తొలగిస్తారో నాకు అర్థం కావడం లేదు. ఇది తీవ్రంగా నిరాశపరిచే అంశం." అని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయం వల్ల



యువ అథ్లెట్లు మానసికంగా కుంగిపోకూడదని సైనా సూచించారు. "ఆటగాళ్లు ఎప్పుడూ ఆగిపోరు. వారు నిరంతరం శ్రమిస్తూ, రాబోయే టోర్నమెంట్లపై దృష్టి పెట్టాలి. అయితే, యువ క్రీడాకారులకు ఇది చాలా కష్టమైన సమయం. ఒక పెద్ద అంతర్జాతీయ టోర్నమెంట్ చేతిజారిపోయిందని వారు భావిస్తారు. ఉదాహరణకు ఉన్నతికి ఈసారి అవకాశం వచ్చి ఉండేది. అంతర్జాతీయ అనుభవాన్ని గడించడానికి ఇదొక మంచి టోర్నమెంట్, కానీ ఆమె ఆ అవకాశాన్ని కోల్పోతోంది. రాబోయే ఆసియా గేమ్స్‌లో ఆమె ఎలా రాణిస్తుందో చూడాలి." అని పేర్కొన్నారు.ఇటీవల జపాన్‌లో అద్భుత ప్రదర్శనతో తిరిగి పాత ఫామ్‌ను అందుకున్న రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధుపై సైనా ప్రశంసలు కురిపించారు. "గత వారం సింధు ఆడిన తీరు అద్భుతం! చాలా కాలం తర్వాత ఆమె ఎటాకింగ్ గేమ్, కోర్టులో వేగవంతమైన మూవ్‌మెంట్స్‌ను చూశాను. దిగ్గజ క్రీడాకారులను ఎప్పటికీ తక్కువ అంచనా వేయలేం. వారికి ఎంతో అనుభవం ఉంటుంది, తమ భావోద్వేగాలను ఎలా నియంత్రించుకోవాలో బాగా తెలుసు. 2019, 2020 నాటి ప్రదర్శనను మళ్లీ పునరావృతం చేస్తున్నందుకు ఉపశమనం కంటే కూడా ఆమె ఎంతో సంతోషంగా ఉండి ఉంటుంది.

# వివాదంలో విక్రమ్ తనయుడు..


## ధ్రువ్‌పై నిర్మాతల మండలిలో ఫిర్యాదు!



ప్రముఖ కోలీవుడ్ నటుడు చియాన్ విక్రమ్ కుమారుడు, యువ హీరో ధ్రువ్ విక్రమ్ ఓ వివాదంలో చిక్కుకున్నారు. వృత్తిపరమైన నిబద్ధతను ఉల్లంఘించారంటూ నీలాద్రి ప్రొడక్షన్స్, పెన్ స్టూడియోస్ సంస్థలు ఆయనపై తమిళ ఫిలిం ఛాంబర్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశాయి. ఒప్పందం ప్రకారం తమ సినిమాను పూర్తి చేయకుండా మరో ప్రాజెక్టును ప్రారంభించి తమను ఆర్థికంగా నష్టపోయేలా చేస్తున్నారని నిర్మాతలు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే.. ధ్రువ్ విక్రమ్ తన నాలుగో చిత్రంగా (చఙఎ4) రమేశ్ వర్మ దర్శకత్వంలో నటించేందుకు అంగీకరించారు. ఈ సినిమా కోసం నిర్మాతల నుంచి ఆయన రూ. 1 కోటి అడ్వాన్స్ కూడా తీసుకున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు కూడా మొదలయ్యాయి. ఒప్పందం ప్రకారం ఈ సినిమా పూర్తయి విడుదలైన తర్వాతే ధ్రువ్ మరో సినిమా చేయాల్సి ఉంది. అయితే, ఈ ఒప్పందాన్ని పక్కనపెట్టి ధ్రువ్ విక్రమ్, ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో కరణ్ దర్శకత్వంలో తన ఐదో చిత్రాన్ని ఇటీవలే ప్రారంభించారు. దీనివల్ల తమ ప్రాజెక్ట్ ఆలస్యమై, పెట్టిన పెట్టుబడిపై వడ్డీ భారం పెరిగి తీవ్రంగా నష్టపోతామని నిర్మాతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తమతో సంప్రదించకుండానే ధ్రువ్ మరో ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ధ్రువ్ విక్రమ్ కెరీర్‌లో ఇలా ప్రాజెక్టులు మధ్యలో ఆగిపోవడం లేదా వివాదాస్పదం కావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఏఆర్ మురుగదాస్, మణిరత్నం వంటి దిగ్గజ దర్శకులతో ప్రకటించిన సినిమాలు కూడా వివిధ కారణాల వల్ల కార్యరూపం దాల్చలేదు. నటుడిగా మంచి ప్రతిభ ఉన్నప్పటికీ, ఇలా తరచూ ప్రాజెక్టుల విషయంలో వివాదాలు రావడం ఆయన కెరీర్ స్థిరత్వంపై ప్రభావం చూపుతోందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు తమిళ ఫిలిం ఛాంబర్ ఇరువర్గాల మధ్య మధ్యవర్తిత్వం వహించనుంది. ఇప్పటికే మైత్రీ మూవీస్‌తో భారీ బడ్జెట్ సినిమా మొదలుకావడంతో ఈ సమస్యను త్వరగా పరిష్కరించుకోవాల్సిన ఒత్తిడి ధ్రువ్‌పై పెరుగుతోంది. కోలీవుడ్, టాలీవుడ్‌లో తన విశ్వసనీయతను నిలబెట్టుకోవాలంటే పెండింగ్ కమిట్‌మెంట్లను పూర్తి చేయడం ఆయనకు అత్యవసరమని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆదర్శ కుటుంబం లో నారా రోహిత్..

## ఆసక్తి రేపుతున్న ఫస్ట్ లుక్ పోస్టర్




విక్టరీ వెంకటేశ్ కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' చిత్రంపై ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో డైనమిక్ యాక్టర్ నారా రోహిత్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధికారికంగా ప్రకటించింది. నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడిస్తూ, ఆయనకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ తమ అధికారిక 'ఎక్స్' ఖాతాలో.. "డైనమిక్ నారా రోహిత్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. చాూఖ47 ప్రాజెక్టులోకి మీకు స్వాగతం పలుకుతున్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రయాణం కోసం ఎదురుచూస్తున్నాం" అని పోస్ట్ చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో నారా రోహిత్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ పోస్టర్‌ను బట్టి చూస్తే, ఆయన ఈ చిత్రంలో ఒక పోలీస్ అధికారి పాత్రను పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47 - చాూఖ 47' అనే వినూత్నమైన టైటిల్‌ను గత ఏడాది డిసెంబర్‌లో ఖరారు చేశారు. అప్పట్లో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో వెంకటేశ్ రోడ్డు మధ్యలో చిరునవ్వుతో నిలబడి ఉన్న లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమాపై మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. వెంకటేశ్ ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోగా ఇప్పుడు తన ఫేవరెట్ దర్శకుల్లో ఒకరైన త్రివిక్రమ్‌తో జత కట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నిజానికి త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా నటిస్తున్న పూర్తిస్థాయి చిత్రం ఇదే మొదటిది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా రాకపోయినా వెంకటేశ్ కెరీర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన 'నువ్వు నాకు నచ్చావ్' చిత్రానికి త్రివిక్రమ్ రచయితగా పనిచేశారు. ఆ సినిమా విజయంలో ఆయన సంభాషణలు కీలక పాత్ర పోషించాయి. ఇప్పుడు నేరుగా ఆయన దర్శకత్వంలోనే సినిమా వస్తుండటంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. గత ఏడాది ఆగస్టులో ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరగ్గా, ఈ బుధవారం నుంచి అధికారికంగా షూటింగ్ ప్రారంభం కానుంది. చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ఇప్పటికే ప్రకటించారు. నారా రోహిత్ చేరికతో సినిమా తారాగణం మరింత బలంగా మారింది.

# మంచి పాత్రల కోసమే వేచి చూస్తున్నా..

## పెళ్లికి కూడా తొందరలేదు: నిధి అగర్వాల్



సినిమా అవకాశాల కోసం తాను ఎప్పుడూ తొందరపడనని... జీవితంలో సినిమాలైనా, పెళ్లయినా దేనికీ హడావుడి పడేది లేదని నటి నిధి అగర్వాల్ స్పష్టం చేసింది. మంచి కథలు, అర్థవంతమైన పాత్రల కోసమే తాను వేచి చూస్తున్నానని తెలిపింది. 'ఈశ్వరన్', 'భూమి', 'కళగ తలైవన్' చిత్రాల తర్వాత తమిళంలో మళ్లీ నటించకపోవడానికి సరైన ప్రాజెక్ట్ రాకపోవడమే కారణమని చెప్పింది. నటనకు ప్రాధాన్యం ఉండే పాత్రలు చేయడానికి తమిళ చిత్రసీమ సరైన వేదిక అని వ్యాఖ్యానించింది. పవన్ కల్యాణ్‌తో 'హరి హర వీరమల్లు', ప్రభాస్‌తో 'ది రాజా సాబ్' వంటి భారీ చిత్రాల్లో నటించడాన్ని గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు నిధి తెలిపింది. ప్రస్తుతం తెలుగు, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్లే తమిళ సినిమాలకు కాస్త దూరమయ్యానని పేర్కొంది. వృత్తిపరంగా తాను ఎంతో కష్టపడతానని, అయితే మిగతా విషయాల్లో చాలా సోమరినని సరదాగా వ్యాఖ్యానించింది. అలాగే తనది చాలా సున్నితమైన మనస్తత్వమని, అందుకే భావోద్వేగాలను బయటకు చూపించనని తెలిపింది.

ప్రస్తుతం మరో రెండు కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వాటి వివరాలు వెల్లడిస్తానని నిధి చెప్పింది. ఇకపోతే ఆమె త్వరలోనే 'మిరాయ్' పార్ట్-2 తో పాటు హిందీ సైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఇన్‌ఫ్లుయెన్సర్' చిత్రాల ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# క్సెస్ అయితే సెకెండ్ ఇన్నింగ్స్ నెక్స్ట్ లెవల్!



నటసింహ బాలకృష్ణ చిత్రాలలో ప్రతి పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ముఖ్యంగా ఆయన సినిమాల్లో విలన్ పాత్రలు ..బలమైన నెగెటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్స్ ఎప్పుడూ ప్రత్యేకంగా నిలుస్తాయి. తాజాగా తెలుగు నటి ఐశ్వర్య రాజేష్ బాలయ్య సినిమాలో ఓ నెగెటివ్ రోల్‌లో కనిపించనుందని వార్తలొస్తున్నాయి. ఇప్పటి వరకు తనదైన నటనతో వైవిధ్యమైన పాత్రలు పోషించి మెప్పించిన ఐశ్వర్యా రాజేష్ ఇప్పుడు ఏకంగా నెగెటివ్ షేడ్స్ పాత్ర ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు కోరటాల శివ రాసిన నెగిటివ్ రోల్ కు ఐశ్వర్యకు పర్ఫెక్ట్ గా సూటువుతుందని అంటున్నారు. మరి ఇందులో నిజాలు తేలాల్సి ఉంది. సాధారణ నటిగా కెరీర్ ప్రారంభించి సహజ సిద్ధమైన నటనతో నటిగా ఎదిగిన ఐశ్వర్య రాజేష్‌కు ఈ అవకాశం నిజమే అయితే పెద్ద సవాల్ అనే చెప్పాలి. సాధారణంగా హీరోయిన్లు కెరీర్ సెకండ్ హాఫ్‌లో ఇలాంటి ప్రయోగాలు చేయడానికి భయపడుతుంటారు. కానీ కథాబలం ఉంటే ఏ పాత్రనైనా చేయడానికి తాను సిద్ధమని ఐశ్వర్య నిరూపిం చుకుంటున్నారు. బాలయ్య లాంటి మాస్ హీరో సినిమాలో నెగెటివ్ రోల్ చేయడం అంటే సాధారణ విషయం కాదు. అది కూడా సినిమాలో కీలకమైన మలుపు తిప్పే పాత్ర అయితే నటనకు పూర్తి స్థాయిలో ఆస్కారం ఉంటుంది? ఐశ్వర్య రాజేష్ కెరీర్ నెక్స్ట్ లెవల్‌కు వెళ్లడం ఖాయం. ఇప్పటి వరకూ ఐశ్వర్యా రాజేష్ పోషించిన గృహిణి ... ఇంటెన్సివ్ లీడ్ రోల్స్ కంటే ఈ పాత్ర ఆమెలోని విభిన్న నటనను బయటకు తీసుకువస్తుంది. టాలీవుడ్‌లో పవర్‌ఫుల్ విలన్ పాత్రలు చేయడానికి నటీమణులు దొరకని ఈ రోజుల్లో ఐశ్వర్య లాంటి టాలెంటెడ్ ఆర్టిస్ట్ ఇలాంటి బాధ్యతను తీసుకోవడం నిజంగా సాహసోపేతమైన నిర్ణయమే. ఈ పాత్ర ద్వారా ఐశ్వర్య టాలీవుడ్ లో మాత్రమే కాకుండా ఇతర భాషల్లోనూ విలక్షణమైన పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా మారే అవకాశం ఉంది. తెలుగు తెరపై పవర్ ఫుల్ విలనిజం పండించడానికి ఎంతోమంది సీనియర్ నటీమణులు ప్రయత్నించినా? సరికొత్త తరహా అప్రోచ్‌తో ఐశ్వర్య దీనికి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని చెప్పొచ్చు. ఒక స్టార్ హీరో సినిమాలో నెగెటివ్ షేడ్స్‌తో కనిపించడం ఆమె కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందనడంలో సందేహం లేదు. అభిమానులు కూడా ఐశ్వర్య రాజేష్‌ను ఒక సరికొత్త కోణంలో చూడటానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నటిగా తన పరిధులను విస్తరించుకోవడానికి ఆమె తీసుకున్న ఈ నిర్ణయం టాలీవుడ్‌లో ఇతర నటీమణులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుంది. -సంక్రాంతికి వస్తున్నాం- సినిమాతో ఐశ్వర్య రాజేష్ లో అసలైన బయట పడింది. ఆమెలో ట్యాలెంట్ ని పక్కాగా వినియోగించుకున్న దర్శకుల్లో అనీల్ రావిపూడి హైలైట్ అయ్యాడు. అప్పటి వరకూ ఐశ్వర్య పోషించని పాత్రలు ఒక ఎత్తైతే? సంక్రాంతి సినిమాలో అమ్మడు పోషించిన పాత్ర మరో ఎత్తులా నిలిచింది. ఆ పాత్రతో ప్రత్యేకమైన గుర్తింపు ఇండస్ట్రీలో దక్కిన సంగతి తెలిసిందే.

# రెండో రోజే 50 శాతం పడిపోయిన జన నాయగన్ కలెక్షన్లు




తమిళనాడు సీఎం విజయ్ నటించిన చివరి సినిమా 'జన నాయగన్' బాక్సాఫీస్ వద్ద తొలి రోజు భారీ ఓపెనింగ్ సాధించినప్పటికీ.. రెండో రోజే వసూళ్లు గణనీయంగా తగ్గాయి. సాక్‌నిల్క్ అంచనాల ప్రకారం.. తొలి రోజు ఈ చిత్రం రూ.42.70 కోట్ల నెట్ వసూలు చేసింది. రెండో రోజు రూ.21.15 కోట్ల నెట్ మాత్రమే రాబట్టింది. అంటే కలెక్షన్లు 50.5 శాతం తగ్గినట్లు అంచనా. దీంతో రెండు రోజుల్లో దేశీయ నెట్ కలెక్షన్లు రూ.63.85 కోట్లకు చేరాయి.

ప్రపంచవ్యాప్తంగా సినిమా రెండు రోజుల్లో రూ.112.5 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి. ఇందులో భారత్ నుంచి రూ.75 కోట్ల గ్రాస్, విదేశాల నుంచి రూ.37.5 కోట్ల గ్రాస్ వచ్చినట్లు సమాచారం. రెండో రోజు ఓవర్సీస్‌లో రూ.10 కోట్ల గ్రాస్ వసూళ్లు నమోదయ్యాయి.

ఈ చిత్రానికి తమిళ వెర్షనే ప్రధాన బలం. రెండో రోజు తమిళంలో రూ.17.95 కోట్ల నెట్ రాగా, హిందీలో రూ.1.85 కోట్లు, తెలుగులో రూ.1.35 కోట్లు వచ్చాయి. తమిళనాడులోనే అత్యధికంగా రూ.15 కోట్ల గ్రాస్ వసూలు కాగా, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్-తెలంగాణ, కేరళ నుంచి కూడా మంచి వసూళ్లు నమోదయ్యాయి. అయితే ప్రేక్షకులు, విమర్శకుల నుంచి సినిమాకు మిశ్రమ స్పందన వస్తోంది. అయినప్పటికీ విజయ్‌కున్న స్టార్‌డమ్‌తో తొలి వారాంతంలో వసూళ్లు మరింత పెరిగే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. అయితే రెండో రోజే కలెక్షన్లు సగానికి పైగా పడిపోవడం మాత్రం చర్చనీయాంశంగా మారింది.

# నాన్న ఆపరేషన్ సక్సెస్ : బ్రహ్మణి



సినిమా షూటింగ్ సమయంలో యాక్షన్ సన్నివేశం చిత్రీకరిస్తుండగా గాయపడిన ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో మోకాలి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. గాయం తీవ్రత దృష్ట్యా ప్రత్యేక వైద్యుల బృందం ఆపరేషన్ నిర్వహించగా, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉంది. శస్త్రచికిత్స అనంతరం ఆయనను నెల రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ క్రమంలో బాలకృష్ణ కుమార్తె, మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి నారా బ్రహ్మణి సోషల్ మీడియా ద్వారా ఆయన ఆరోగ్యానికి సంబంధించి అధికారిక సమాచారాన్ని పంచుకున్నారు. నాన్నకు ఆపరేషన్ సక్సెస్ ఫుల్‌గా ముగిసిందని, ఆయన వేగంగా కోలుకుంటూ పాత ఉత్సాహాన్ని తిరిగి పొందుతున్నారని ఆమె వెల్లడించారు. త్వరలోనే ఆయన మళ్లీ ప్రజాక్షేత్రంలోకి, పనుల్లోకి వస్తారని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో తమ కుటుంబం కోసం ప్రార్థించి మద్దతుగా నిలిచిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉన్న బాలయ్య మరో మూడు నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశముంది. అనంతరం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుని పూర్తిగా కోలుకున్న తర్వాత తిరిగి సెట్స్‌లోకి అడుగుపెట్టనున్నారు. కాగా, ఈ హఠాత్ పరిణామంతో ఆయన నటిస్తున్న »NBK 111‘ సినిమా చిత్రీకరణకు తాత్కాలికంగా విరామం పడింది. బాలయ్య కోలుకున్న వెంటనే తదుపరి షెడ్యూల్‌ను ప్రారంభించేందుకు చిత్రబృందం సన్నాహకాలు చేస్తోంది.

"MANA VISHWAM" vide PRGI Registration No. "TGTEL/26/A4450" Printed by SRI VENKATESWARA PRINTING SOLUTIONS, Published by Nameendla Pramod on behalf of Nameendla Pramod, printed at 11-1/B/42, BPM GREEN LANDS COLONY, PRVATHAPUR, MEDIPALLY MANDAL AND DIVISION, GHMC, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500098 and published at H No 2-96, Geesugonda, Gorrekunta editor Nameendla Pramod. Gmail- manavishwamtelugudaily@gmail.com, Cell- 6305638569